RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :86 ‖ హైదరాబాద్ ‖ శనివారం, మే 03, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## ప్రపంచానికి ఇదే సందేశం ఇచ్చాం

- దేశ భద్రత విషయంలో మొత్తం విపక్షం కేంద్రానికి మద్దతుగా నిలుస్తుంది
- మోదీ ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన నిర్వహించాలని నిర్ణయించింది.
- పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన వ్యూహం కనిపించలేదు
- రాహుల్ గాంధీ కాన్పూర్‌లో చనిపోయిన శుభం ద్వివేదీ కుటుంబాన్ని కలిశారు.
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

## అవినీతి మరకలను నిరూపిస్తే దేనికైనా సిద్ధం



- 'ఇలంబర్తికి వచ్చింది ప్రమోషన్.. డిమోషన్ కాదు'
- నా పరిధిలో ఉన్న అన్నింటిలో విచారణ చేసుకోండి
- మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్
- అధికారుల బదిలీ సర్వ సాధారణం

**హైదరాబాద్**

తన పరిధిలో ఉన్న శాఖల్లో అవినీతి జరిగిందంటూ వచ్చిన ఆరోపణలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. దీనికి సంబంధించి తన పరిధిలోని అన్ని డిపార్ట్ మెంట్లలో విచారణ చేసుకోవచ్చని సవాల్ చేశారు. మీడియాతో చిట్ చాట్ చేసిన పొన్నం తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై స్పందించారు. చిన్న స్థాయి నుంచి మంత్రిగా ఎదిగానని, తనపై వచ్చిన అవినీతి మరకలను నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమేనన్నారు. తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదని, తన దగ్గరున్న ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి కింది స్థాయి అధికారి వరకూ మంచి - మిగతా3లో

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

- మే 5 నుంచి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి.
- నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు



**రాజన్న సిరిసిల్ల**

భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్ల నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా



## సిక్కు ఆర్మీ సైనికులకు రెచ్చగొట్టేలా..

- ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ సందేశం
- పాకిస్థాన్‌తో భారత్ యుద్ధం చేస్తే సిక్కు సైనికులు పోరాడవద్దని
- సిక్కులకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ 'స్నేహపూర్వక' దేశం
- 'భారతదేశం పాకిస్థాన్‌పై దాడి చేస్తే, అది భారతదేశానికి, ప్రధాని మోదీకి చివరి యుద్ధం అవుతుంది

## గ్రూప్-1 నియామకాలపై స్టే కొనసాగింపు

- జూన్ 11కి విచారణ వాయిదా!
- ఈ నెల 17న నియామకాల ప్రక్రియను నిలిపివేయాలి
- వెకేషన్‌లోగా స్టేపై నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ చెప్పింది

**హైదరాబాద్**

రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాలను తాతాలికంగా నిలిపివేస్తూ ఏప్రిల్ 17న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయంటూ ఎం. పరమేశ్ మరో 20 మంది అభ్యర్థులు దాఖలు చేసిన కేసులో న్యాయమూర్తి జస్టిస్ నామవరపు





## కమ్ముకున్న యుద్ధ మేఘాలు

- పాక్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో భారత్ ఫైటర్ జెట్లు
- ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విన్యాసాలు చేస్తున్నయుద్ధ విమానాల్లో రాఫెల్, మిగ్-29, మిరాజ్ 2000 ఉన్నాయి
- అందుబాటులోకి రాత్రి వేళల్లో ల్యాండ్ చేసేలా యుద్ధ విమానాలు

## రెండు నెలలు ఆహారం నిల్వ చేసుకోండి

- పౌరులను కోరిన పీఓకే
- లోకల్ అసెంబ్లీని ఉద్దేశించి పీఓకే ప్రధానమంత్రి చౌదరి అన్వర్ అల్ హక్
- ఎల్ఓసీ వెంబడి 13 నియోజకవర్గాల్లో రెండు నెల పాటు ఆహార పదార్థాలు నిల్వ చేసుకోవాలి







## గవర్నర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్**

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయం.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కృషి ఫలితమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి ప్రామాణికంగా స్పష్టమైన లెక్కల్ని వెల్లడించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ విషయంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎవరెన్ని మాట్లాడినా... కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణన, కులగణన చేపడుతోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. చౌకబారు విమర్శలు చేసేవారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. కులగణనను తాము ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ విజయశాంతి, కాంగ్రెస్ సీనియర్ నేతలు వీహెచ్, మధుయాష్కి తదితరులు ఉన్నారు.

# నేనింతే!



- క్లారిటీ ఇస్తున్న మీనాక్షి
- పార్టీని బలోపేతం చేయడమే మీనాక్షి ముందున్న లక్ష్యం.
- తనకు అప్పగించిన బాధ్యతను పకడ్బందీగా పూర్తి చేయడమే ఆమె కర్తవ్యం.
- ఒక రకంగా చెప్పాలంటే మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ నేతలకు కొరకరాని కొయ్యగా తయారయ్యారన్నది వాస్తవం
- మీనాక్షి ముందు మోకరిల్లాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు
- ఆమె కు వాస్తవ పరిస్థితులు చెబితే చాలు
- వెంటనే వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో కొందరు మాత్రం హ్యాపీగానే ఉన్నారు

**హైదరాబాద్**

రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ నేతలకు మింగుడుపడటం లేదు. ఆమె భిన్నమైన నేత. గతంలో మాదిరిగా ఇన్ ఛార్జులుగా వ్యవహరించిన వారి తరహా కాదు. మీనాక్షి నటరాజన్ రూటే సపరేటు. పార్టీని బలోపేతం చేయడమే మీనాక్షి ముందున్న లక్ష్యం. అందుకోసం ఆమె ఏ నిర్ణయమైనా తీసుకుంటారు. మొహమాటాలు లేవు. తనకు అప్పగించిన బాధ్యతను పకడ్బందీగా పూర్తి చేయడమే ఆమె కర్తవ్యం. ఒక రకంగా చెప్పాలంటే మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ నేతలకు కొరకరాని కొయ్యగా తయారయ్యారన్నది వాస్తవం. ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి నేతల వరకూ మీనాక్షి నటరాజన్ ఒకే విధానం అవలంబిస్తూ పార్టీలో హాట్ టాపిక్‌గా మారారు... మీనాక్షి నటరాజన్ ఇటీవల హైదరాబాద్ యూనివర్సిటీ భూముల వివాదంలో సచివాలయంలో మంత్రులతో సమావేశం జరిపిన ఘటన వివాదం అయినప్పటికీ ఆమెకు అధినాయకత్వం అప్పగించిన బాధ్యతను పూర్తి చేశారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ప్రజల్లో కూడా వ్యతిరేకత వస్తుందని టెన్ జన్ పథ్ కు నేరుగా నివేదిక అందించారని తెలిసింది. అందుకే మీనాక్షి నటరాజన్ ఎవరికీ భయపడరు. వెరవరు. ఆమెకు అందరూ భయపడాల్సిందే. అలాగని చేతులు కట్టుకుని గులాం గిరీ చేయాల్సిన పనిలేదు. మీనాక్షి ముందు మోకరిల్లాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. ఆమె కు వాస్తవ పరిస్థితులు చెబితే చాలు. వెంటనే వాటిని - మిగతా3లో

# సంపాదకీయం

## ముసాయిదా తీర్మానం నీరుగారినట్టేనా!

పహల్గాం ఉగ్రఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం పాఠం ఉంటుందని భారత్ ఆశించింది. కానీ తీర్మానం ఎవరికీ ఏమాత్రం నొప్పి కలగని రీతిలో మొక్కుబడి తంతుగా ముగిసింది. " అంతర్జాతీయ శాంతిభద్రతలకు తీవ్రమైన ప్రమాదం కలిగించే బహు రూపాల్లో, వ్యక్తీకరణల్లో ఉగ్రవాదం నెలకొంది. ఉగ్రవాద మూకలను, వారిని పెంచి పోషిస్తున్న బాధ్యులను చట్టం ముందుకు తీసుకురావలసిన అవసరం ఉంది" అని తీర్మానం ప్రకటించింది. ఈ ప్రకటనలతో ఎలాంటి ఫలితం ఉండదన్న సంగతి అందరికీ తెలిసిందే. పహల్గాం దాడికి తామే బాధ్యులమని ది రెసిస్టెన్స్ ఫోర్స్ (టిఆర్ఎఫ్) మొదట్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ టిఆర్ఎఫ్ పేరు తీర్మానంలో ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే టిఆర్ఎఫ్ వంటి ఉగ్రవాద పిల్ల సంస్థలకు మూలవేరుగా పేర్కొనే లష్కర్ ఇ తొయిబాను ఉగ్రవాద సంస్థగా భద్రతా మండలి ఎప్పుడో గుర్తించింది. పహల్గాం దాడి వెనుక లష్కర్ ఇ తొయిబా ప్రేరణ ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ లష్కర్ ఇ తొయిబా పేరు కానీ, దీంతో సంబంధం ఉన్న గ్రూపుల విషయం కానీ తీర్మానంలో ఎక్కడా పేర్కొనక పోవడం విశేషం. ముస్లిమేతరులను టార్గెట్ చేసుకున్న ఉగ్రవాదుల గురించి కానీ, మతపరమైన ఉద్రిక్తతలను ప్రేరేపించే లక్షం పెట్టుకున్న విద్రోహ చర్య గురించి కానీ, తీర్మానంలో రేఖామాత్రమైనా ప్రస్తావించలేదు. ఉగ్రవాద నిర్మూలన ప్రయత్నంలో గతంలో మాదిరిగా భారత ప్రభుత్వంతో అన్ని దేశాలూ సహకరించాలన్న సూచన కూడా తీర్మానంలో చోటు చేసుకోలేదు. ఇదివరకటి తీర్మానాలతో పోలిస్తే ఇప్పటి తీర్మానం భాష ముసాయిదా పూర్తిగా నీరు కారిపోయినట్టు స్పష్టమవుతోంది. రాజీ పూర్వకంగా అందరికీ ఆమోదయోగ్యమైన భాషను ఉపయోగించినట్టు తెలుస్తోంది. దీని వెనుక పాకిస్థాన్, చైనా దేశాల ప్రభావం ఉన్నట్టు చెప్పవచ్చు. భద్రతా మండలికి శాశ్వతేతర సభ్య దేశంగా ఈ ఏడాదే పాకిస్థాన్ ఎన్నికైంది. పాకిస్థాన్‌కు సర్వకాల మిత్రదేశం చైనా. పాకిస్థాన్‌ను ఇరకాటంలో పెట్టే సంక్లిష్టమైన తీర్మానాలను తీసుకురాకుండా చూడడంలో చైనా హస్తం ఉంది. గతంలో కూడా అనేకసార్లు పాకిస్థాన్ పక్షాన చైనా నిలిచిన ఉదంతాలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిపై తమపై వచ్చిన ఆరోపణలపై ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించేందుకు పాకిస్థాన్ ఎంతో ప్రయత్నిస్తోంది. దానికి చైనా, అమెరికా సాయం కోరుతోంది. ఈ సందర్భంలో పహల్గాం దాడిపై నిష్పాక్షిక దర్యాప్తును వేగవంతం చేయాలని పాకిస్థాన్ డిమాండ్ చేస్తోంది. దానికి చైనా వంత పాడుతోంది. అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలైనా సరే పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏ తీర్మానం తీసుకువచ్చినా ఆమోదం లోకి తీసుకురావద్దని ప్రస్తుత భద్రతా మండలి అధ్యక్షుడు , ఫ్రాన్స్ దౌత్యవేత్తకు పరోక్షంగా చైనా సంకేతాలందిస్తోంది.

ఫలితంగా భద్రతా మండలి తీర్మానం పసలేక మెత్తగా వెలువడింది. తీర్మానంలో టిఆర్ఎఫ్ పేరు లేకుండా చేయడంలో అమెరికాతో కలిసి చైనా లాబీ చేయడంలో కృతకృత్యురాలైంది. ఎలాంటి సాక్షాధారాలు లేవని టీఆర్ఎఫ్‌ను తప్పించింది. దీంతో టీఆర్ఎఫ్ తన ఇదివరకటి ప్రకటనను ఉపసంహరించుకుంది. టీఆర్ఎఫ్ పేరును తొలగించి భద్రతా మండలి తుది తీర్మానం ఖరారు చేసిన తరువాత పాకిస్థాన్ విధానపరమైన వైఖరికి అనుకూలంగా తనకు తాను మలచుకుంది. పాకిస్థాన్ సార్వభౌమత్వాన్ని , భద్రతను చైనా సమర్థిస్తుందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఝీ ప్రకటించడం ఈ సందర్భంగా గమనార్హం. పాకిస్థాన్‌లో వివిధ ప్రాజెక్టుల్లో కొన్ని వేల మంది చైనా జాతీయులు పనిచేస్తున్నారు. మిత్రదేశమైన పాకిస్థాన్‌ను ఉగ్రవాద విషయంలో తూర్పారపట్టితే పాక్‌తో వైరం కొని తెచ్చుకోవలసి వస్తుందని, పాక్ లోని చైనా జాతీయులకు రక్షణ లేకుండా పోతుందని చైనా ముందుచూపుతో వ్యవహరిస్తోంది. భద్రతా మండలి వ్యవహారం భారత్‌కు అసంతృప్తి కలిగిస్తోంది. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ అత్యంత కఠినమైన పదజాలంతో తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలన్న ఆలోచనలో భారత్ ఉంది. పాకిస్థాన్ స్థావరంగా ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్న జైష్ ఇ మొహమ్మద్ చీఫ్ మసూద్ అజహర్ నిర్వాకాన్ని పుల్వామా దాడి తరువాత భారత్ ప్రపంచానికి చాటి చెప్పింది. పహల్గాం దాడికి బాధ్యులైన టిఆర్ఎఫ్ వంటి ఉగ్రసంస్థలను ఐక్యరాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు నిరూపించాలన్న పట్టుదలతో భారత్ ఉంది. 2008 లోముంబై, 2019 లో పఠాన్‌కోట్, 2019లో పుల్వామా ఉగ్రదాడులు జరిగిన నేపథ్యంలో అలాంటి ఉగ్రదాడులకు వీలు కల్పించకుండా ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తామని పాకిస్థాన్ గతంలో అనేక సార్లు భారత్‌కు ద్వైపాక్షిక చర్చల్లో హామీలు ఇచ్చింది. కానీ ఏవీ నెరవేర్చలేకపోయింది. భారత్‌తో దౌత్యపరమైన సంబంధాలు కూడా సరిగ్గా సాగించడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక మూలాలపై వేటు వేయాలన్నది భారత్ ప్రధాన లక్షం. ఉగ్రసంస్థలకు పాకిస్థాన్ నిధులు అందిస్తోందన్న కారణం చూపించి ఫైనాన్షియల్ టాస్క్ ఫోర్స్ ముందు పాక్‌ను నిలబెట్టాలని భారత్ సిద్ధమవుతోంది. 2012 నుంచి 2015,2018 నుంచి 2022 సమయాల్లో పాకిస్థాన్‌ను గ్రే లిస్టులో ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్సు ఉంచిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ప్రపంచ వేదిక సాక్షిగా ఉగ్రవాద నిర్మూలనకు బహుముఖ ప్రయత్నాలు చేయాలని భారత్ యోచిస్తోంది. ముంబై ఉగ్రదాడుల్లో కీలక పాత్ర వహించిన ఉగ్రవాది తహవూర్ రాణాను అమెరికా నుంచి బహిష్కరింప చేసి ఏ విధంగా భారత్ తన చట్టం ముందుకు తీసుకు రాగలిగిందో అదే విధంగా పహల్గాం ఉగ్రదాడి ముష్కరులను న్యాయస్థానం ముందు నిలబెట్టగలిగితేనే పహల్గాం దాడిలో అమరులైన వారికి ఆత్మశాంతి లభిస్తుంది.

# కొత్త పుంతలుతొక్కుతున్న అబద్ధాలు

నీ స్నేహితులను చూస్తే నువ్వెలాంటి వాడివో తెలుస్తుందన్నది ఒక లోకోక్తి. అనేక దేశాల నేతలు డోనాల్డ్ ట్రంప్ తమ జిగినీ దోస్తు అని చెప్పుకోవటం, చెట్టపట్టాల్ వేసుకొని తిరగటం తెలిసిందే. ట్రంప్ దాదాపు ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మీడియాతో మాట్లాడితే, నోరు విప్పేది లేదని మోడీ భీషణ ప్రతిజ్ఞ చేసినట్టు వ్యవహరిస్తారు! ట్రంప్ పచ్చి అబద్ధాల కోరు అని చైనా తాజాగా చెబుతోంది, ఒక్క చైనాయే కాదు, అమెరికా మీడియా సైతం గతంలోనూ ఇప్పుడూ అదే చెబుతోంది. రోజూ ఎన్ని అసత్యాలు, తప్పుడు సమాచారం చెబుతున్నదీ లెక్కలు తీయటం ఒక పనిగా మారింది. తాజా అబద్ధం ఏమిటంటే చైనా అధ్యక్షుడు తనతో మాట్లాడినట్లు ట్రంప్ చెప్పాడు. ఎప్పుడు అంటే అవన్నీ మీకెందుకు మూడు నాలుగు వారాల్లో పన్నుల మీద అమెరికా ఒప్పందం చేసుకుంటుంది అన్నాడు. పన్నుల నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు చైనా సంకేతం పంపింది, పూర్తి విజయం నాదే అని కూడా చెప్పుకున్నాడు. పన్నుల గురించి అమెరికాతో ఎలాంటి సంప్రదింపులు, చర్చలు జరగటం లేదని చైనా విదేశాంగ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు స్పష్టం చేశాయి. అమెరికా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించాయి. ఇక ట్రంప్ అసత్యాలు, వక్రీకరణల విషయానికి వస్తే రెండోసారి పదవీ స్వీకారం చేసిన రోజే 20 అబద్ధాలు చెప్పినట్లు మీడియా విశ్లేషించింది. తొలి నాలుగేళ్ల పదవీ కాలంలో 30,573 అబద్ధాలు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక వెల్లడించింది. తొలి వంద రోజుల్లోనే 492 అబద్ధాలు, 2020లో ఓటింగ్‌కు ముందు నవంబరు రెండవ తేదీన ఒక్క రోజే 503 అవాస్తవాలు చెప్పి ఓటర్లను ఆకట్టుకొనేందుకు చూసినట్లు ఆ పత్రిక పేర్కొన్నది. నిజంగా ఒక రాజకీయ నేత అలా మాట్లాడతారా అన్న అనుమానం ఉంటే ట్రంప్, అతగాడి స్నేహితులను చూడాల్సిందే. ట్రంప్ నోటి నుంచి సగటున రోజుకు 21 తప్పుడు సమాచారం లేదా అబద్ధాలు వెలువడినట్లు తేలింది. తొలి ఏడాదిలో రోజుకు సగటున ఆరు, రెండో ఏడాది 14, మూడో ఏడు 22, నాలుగో సంవత్సరం 39 చొప్పున, అంటే పదవీ కాలం ముగిసే వ్యవధి దగ్గరపడిన కొద్దీ అబద్ధాలు పెరిగాయి. న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం సంస్థ ఏకంగా ట్రంప్ అబద్ధాల సమాచార కేంద్రాన్నే ఏర్పాటు చేసింది. రెండోసారి తొలి రోజే రెండు ప్రసంగాలలో 20 అబద్ధాలతో ప్రారంభం అయిన తీరు చూస్తే నాలుగేళ్లలో గత రికార్డును బద్దలు కొట్టేందుకు ఎంతో కాలం పట్టదనిపిస్తోంది. ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎవరికైనా అభినందనలు తెలపటం ఒక సంప్రదాయం, కానీ అబద్ధాల కోరు ట్రంప్‌ను నా స్నేహితుడు అంటూ మోడీ సందేశాలు పంపారు. వివిధ సందర్భాలలో వర్ణించారు కూడా. రాజకీయాల పుట్టుకతోనే అబద్ధాలు కూడా వెంట వచ్చాయిగానీ ఇటీవలి కాలంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎవరు అవునన్నా కాదన్నా వాటికి డోనాల్డ్ ట్రంప్, అతగాడి బాటలో నడిచే వారు నిష్ణాతులుగా మారారు. అతగాడిని చూసి ఉత్తేజం, ఉత్సాహం పొంది ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు లేదా ప్రధానులు కూడా సిగ్గూ ఎగ్గూ లేకుండా అవాస్తవాలు, అసత్యాలు, వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకుడంటే ఒపీనియన్స్ (అభిప్రాయాలు) మారుస్తూ ఉండాలని గురజాడ చురక అంటించారు. ఆయనే ఇప్పుడు బతికి ఉంటే అబద్ధాలు చెప్పని వాడు రాజకీయ నేత కానే కాదని గిరీశం చేత చెప్పించి ఉండేవారు. జర్నలిస్టులు వార్తలను సేకరించే పనిలో భాగంగా నేతల మాటల్లో అబద్ధాలు ఎన్ని ఉన్నాయో ఎత్తి చూపే పని భారం వారి మీద పడిందంటే అతిశయోక్తి కాదు. ఫ్యాక్ట్ చెక్ పేరుతో కొన్ని సంస్థలు ప్రత్యేకంగా సిబ్బందినే నియమించాయి. ట్రంప్ రెండవసారి జనవరి 20న పదవిని చేపట్టి వందవ రోజు పూర్తి చేసుకొనేందుకు ముందుకు పోతున్నాడు. ఈ లోగానే మీడియాను అణచివేసేందుకు కూడా పూనుకున్నాడు. సరిహద్దులు లేని రిపోర్టర్లు అనే సంస్థ పత్రికా స్వేచ్ఛ మీద రాజ్యాంగేతర దాడి ఎలా జరుగుతున్నదో వివరించింది. ఆరోగ్యం, నేరాల వంటి సమాచారం తెలుసుకొనేందుకు వీలు కల్పించే ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల నుంచి ఎనిమిదివేల పేజీలను ప్రభుత్వం తొలగించింది. జనాలు, మీడియాకు సమాచారం అందకుండా చేయటం తప్ప ఇది మరొకటి కాదు. ప్రభుత్వం నిర్వహించే 180 రేడియో స్టేషన్లను మూసివేసేందుకు గాను వాటికి అందచేస్తున్న 110 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేయాలని పార్లమెంట్‌ను కోరాడు. దీనివలన గ్రామీణ, సుదూర ప్రాంతాల వారికి వాటి సేవలు నిలిచిపోతాయి. ప్రభుత్వ రంగంలోని మీడియాకు ప్రతి ఏటా సగటున ఒక పౌరుడు చెల్లిస్తున్న మొత్తం కేవలం 1.6 డాలర్లు మాత్రమే. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి అధ్యక్ష భవన వార్తలను సేకరించకుండా అసోసియేటెడ్ ప్రెస్(ఏపి) సంస్థ విలేకర్లను నిషేధించారు. మెక్సికో గల్ఫ్ పేరును అమెరికా గల్ఫ్ అని మార్చినప్పటికీ ఆ సంస్థ తన వార్తల్లో పాత పేరునే వినియోగిస్తుండటమే దీనికి కారణం. ఏప్రిల్ 9న ఒక కోర్టు ఈ నిషేధం ఎత్తివేయాలని ఆదేశించినప్పటికీ ఖాతరు చేయటం లేదు. తన స్వంత సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా 64 సార్లు మీడియా మీద అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడు. 2021 జనవరి ఆరున కాపిటోల్ వద్ద జర్నలిస్టులపై దాడి చేసిన కేసులో శిక్షలు పడిన తన అనుచరులైన 13 మంది గూండాలను క్షమాభిక్ష పేరుతో విడుదల చేశాడు. మీడియా సంస్థలను వేధించేందుకు ఆరు కంపెనీలపై విచారణకు ఆదేశించాడు. ప్రాజెక్టు 2025 పేరుతో ట్రంప్ ఎజెండాకు రూపకల్పన చేసిన బ్రెండన్ కార్, మీడియా నియంత్రణ కమిషన్ చైర్మన్‌ను చేసిన తరువాత ట్రంప్ గురించి విమర్శనాత్మక వార్తలను అందించే సిబిఎస్, ఎబిసి, ఎన్‌బిసి, ఎన్‌పిఆర్, పిబిఎస్, కాలిఫోర్నియా టెలివిజన్‌లపై విచారణ పేరుతో వేధింపులకు పూనుకున్నాడు. నాలుగు సంస్థలపై ట్రంప్ వ్యక్తిగతంగా పరువునష్టం కేసులు వేశాడు. ఇక కమ్యూనిజానికి, తమను వ్యతిరేకించే దేశాల గురించి తప్పుడు ప్రచారం చేసేందుకు అమెరికా ప్రభుత్వం యుఎస్ ఏజన్సీ ఫర్ గ్లోబల్ మీడియా అనే సంస్థను దశాబ్దాల క్రితమే ఏర్పాటు చేసింది. తరువాత మీడియా పెద్ద ఎత్తున విస్తరించి అలాంటి ప్రచారం చేసేందుకు వాటితో పెద్దగా అవసరం లేకపోయింది. అందుకే అది నిర్వహించే రేడియో, టీవీ సేవలను నిలిపివేయాలని ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. విలేకర్లను సెలవుపై వెళ్లాలని కోరారు. ఈ సంస్థ ద్వారా నిర్వహించే వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, యూరోప్ లిబర్టీ వంటి వాటిలో కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేక వార్తలను ప్రచారం చేస్తున్నారు. అవి ఎంతగా రెచ్చగొట్టినా అమెరికా పాలక వర్గానికి వచ్చిన మేలేమీ లేకపోవటంతో ట్రంప్ వాటికి నిధులు నిలిపివేశాడు. ఈ చర్య వలన మూడున్నర వేల మందికి పైగా జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఉపాధి కోల్పోనున్నారు. ఈ సంస్థలలో పని చేస్తూ తప్పుడు వార్తలను ప్రచారం చేసిన జర్నలిస్టులలో విదేశాలకు చెందిన 84 మందిని స్వదేశాలకు పంపాలని నిర్ణయించింది. అయితే వారిలో అనేక మందిని ఆయా దేశాలు కేసులు పెట్టి జైలు పాలు చేసే అవకాశం ఉందట. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసేందుకు వివిధ దేశాలలో ప్రైవేటు టీవీలు, పత్రికలకు, కొందరు జర్నలిస్టులకు సిఐఏ, ఇతర సంస్థల ద్వారా పెద్ద ఎత్తున నిధులు అందచేస్తున్న సంగతి తెలిసిందే

# బూదరాజు సేవలు చిరస్మరణీయం

తెలుగు భాషకు తన జీవనాన్ని అంకితంగా సమర్పించుకున్న వారు అరుదు. వారిలో బూదరాజు రాధాకృష్ణ ప్రముఖులు. వాక్ నిపుణత, వ్యాకరణ విలాసం, పదబంధాల పరిపుష్టతతో కూడిన ఆయన రచనలు పరిశుద్ధమైన భాషా సేవకు నిలువెత్తు నిదర్శనాలు. 'తెలుగు భాషా భక్తుడు' అనే పదం ఆయనకు అక్షరార్థంగా అంకితమవుతుంది. బూదరాజు రాధాకృష్ణ తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక విశిష్టమైన వ్యక్తి. వారు కేవలం ఒక భాషా శాస్త్రవేత్తగానే కాకుండా, సీనియర్ పాత్రికేయులుగా, రచయితగా, అనువాదకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు. తెలుగు భాషకు, పాత్రికేయ రంగానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. తెలుగు సాహితీ సముద్రంలో ఎన్నో మాణిక్యాలు వెలుగుతూనే ఉన్నాయి. అటువంటి అమూల్య వెలుగులు ప్రసాదించిన మణి మాణిక్యాలలో ఒకరు బూదరాజు రాధాకృష్ణ. భాషపై అపారమైన ప్రేమ, పరిశోధనా దృక్పథం, పాత్రికేయ శ్రద్ధ, రచనా నైపుణ్యంఈ నాలుగు మణిపూసలతో ఆయన నిర్మించిన జీవన మార్గం తెలుగు భాషాభిమానులకు మార్గదర్శిగా నిలిచింది. బూదరాజు రాధాకృష్ణ 1932 మే 3న ప్రకాశం జిల్లా వేటపాలెం గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య చీరాలలో, ఉన్నత విద్య విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాగింది. భాషపై ఆసక్తితో ' Historical Grammar of Early Telugu Inscriptions " అనే విషయంపై 1965లో డాక్టరేట్ పొందారు. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం అందించిన భాషా అధ్యయనానికి చెందిన అపూర్వ కీర్తిగా గుర్తించబడింది. చీరాల వి.ఆర్.ఎస్. కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా తన ఉపాధ్యాయ జీవితం ప్రారంభించిన రాధాకృష్ణ , తర్వాత తెలుగు అకాడమీలో డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. భాషా ప్రామాణికతకు తోడ్పడే అనేక పుస్తకాలను ఈ సమయంలో సమీకరించారు. 1988లో పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఆయన సేవా ధర్మం ముగిసి పోలేదుకావలసిన చోటా, అవసరమైన సమయంలో రచన ద్వారా ఆయన శబ్దజీవితమై మిగిలారు. పదవీ విరమణ అనంతరం "ఈనాడు" జర్నలిజం సంస్థ లో ప్రాచార్యులుగా పదేళ్ల పాటు సేవలందించారు. ఎంతోమంది యువ పాత్రికేయులకు భాషా శాస్త్రం, రచనా వ్యాకరణం బోధించి, వారిని సామాజిక పరిణతితో కూడిన రచయితలుగా తీర్చిదిద్దారు.

"పుణ్యభూమి" శీర్షికతో 'సి. ధర్మారావు' కలం పేరుతో వందలాది వ్యాసాలు రాసారు. భాషా విలువ, సంస్కృతి పరంపర, చరిత్ర సంక్రమణ, సమకాలీన సమీక్ష వంటి అనేక అంశాలు ఆయన వ్యాసాల్లో పదునైన పరిశీలనతో కూడుకున్నవి. ఈ వ్యాసాలు ప్రజలలో పాఠనాభిరుచి పెంచేలా, ఆలోచనలను పెంచేలా ఉండేవి. తెలుగు భాషా శాస్త్ర పరిశోధనకు బూదరాజు కృషి విలువైనదిగా గుర్తించ బడింది. "వాస్తు పదకోశం", "వ్యవహార కోశం", "తెలుగు దినపత్రికల భాష" వంటి ప్రామాణిక రచనలు ఆయన మేధస్సుకు నిదర్శనాలు. నన్నయ పూర్వకాలపు శాసన భాషను అధ్యయనం చేసి, మాండలికాల వ్యాప్తిపై చేసిన విశ్లేషణ భాషా పరిశోధకులకు గొప్ప వనరుగా నిలిచింది. వ్యాకరణ నియమాలు, వినియోగ నిబంధనలు, భాషా అభివృద్ధిలో సమాజ పాత్ర వంటి అంశాలపై ఆయన వ్యాఖ్యానాలు అత్యంత విలువైనవిగా భావించ బడుతున్నాయి. రాధాకృష్ణ రచయితగా తెలుగుని ప్రభావవంతమైన భావ ప్రకటనకు ఒక పటిష్ఠమైన రూపకర్త. పాత్రికేయులకు మార్గదర్శకంగా "రచన రీతులు", "తెలుగుబడి" వంటి పుస్తకాలు రచించారు. మహాకవి శ్రీశ్రీ జీవితాన్ని ఆంగ్లంలో రచించి, స్వయంగా తెలుగులోకి అనువదించారు. "మరవరాని మాటలు" అనే గ్రంథంలో తెలుగు సాహిత్యంలోని అమూల్య సూక్తులను సంకలనం చేశారు. అంతేకాక, నోమ్ చాంస్కీ, కార్ల్ మార్క్స్, గుల్జార్ వంటి రచయితల రచనలను తెలుగులోకి అనువదించి భావానువాదానికి అర్థవంతమైన ప్రమాణాలు నెలకొల్పారు. జ్ఞానం, వినయం, మిత భాషణం, శ్రద్ధ అనే నాలుగు గుణాలతో ఆయన మానవీయత వెలిసింది. సుకల నారాయణ, కాళోజీ నారాయణరావు, న్యాపతి సుబ్బారావు వంటి ప్రముఖులతో ఉన్న సన్నిహిత సంబంధాలు ఆయన సమాజాభిముఖ దృక్పథానికి ప్రతీకలుగా నిలిచాయి. విశేషమైన విషయ పరిపక్వత, పదాలను నాణ్యంగా ఉపయోగించే నైపుణ్యం ఆయన రచనలకు స్ఫూర్తినిచ్చాయి. బూదరాజు రాధాకృష్ణ జీవితం తెలుగు భాషకు అంకితమై, పరిశోధనతో నిండి, శ్రద్ధతో నడిచిన ఆత్మసాక్షాత్కార యాత్ర. ఆయన రచనలు నేటికీ తెలుగు అధ్యాపకులకు, పాత్రికేయులకు, తర్జుమకారులకు మార్గదర్శిగా నిలుస్తున్నాయి. తెలుగు భాషే తన ముక్తిపథం అని నమ్మి జీవితాంతం అదే వైపు నడిచిన బూదరాజు రాధాకృష్ణ , సాహిత్యాన్ని మానవీకరించిన సాహితీ వేత్త గానే నిలిచారు.

ఆయన రచనలు భాషానురాగులకు ఆదర్శంగా, పాత్రికేయులకు పాఠశాలలా నిలిచాయి. తెలుగు భాషా పట్ల ఆయన కలిగిన భక్తిసజీవంగా శబ్దంలో, వాక్యంలో, వ్యాసంలోఇప్పటికీ స్పందిస్తోంది.

# కానరాని మీడియా స్వేచ్ఛ..

ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీనపత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాకపోవడం విచారకరం. భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఘణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్ధం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది.

దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు.

మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్‌కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.

# ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను అందరూ సద్వినియం చేసుకోవాలి ....

**రామవరం సాధన గ్రౌండ్లో అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన టూ టౌన్ సీఐ రమేష్ కుమార్, సమ్మర్ క్యాంపు ను అందరూ వినియోగించుకోవాలి కోచ్ ఎస్ కే రియాజ్ పాషా...**



భద్రాద్రి కొత్తగూడెం మే 02 (వుదయం ప్రతినిధి)జిల్లాలో యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమైనాయి. అందులో భాగంగా శుక్రవారం రోజున టూ టౌన్ సీఐ రమేష్ కుమార్ చేతుల మీదుగా రామవరం సాధన గ్రౌండ్లో అథ్లెటిక్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యతోపాటు, క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమని ఈ క్యాంపును ప్రతి క్రీడాకారుడు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడలలో రాణించి ఎంతోమంది రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు తెచ్చుకున్నారు అదే తరహాలో శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడలను కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ రియాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈరోజు నుండి రామవరం సాధన గ్రౌండ్ లో ప్రారంభమైన వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# బీఎచ్ఈఎల్ ఫ్లైఓవర్‌ను పరిశీలించిన మెదక్ ఎంపీ రఘునాథన్ రావు

నంగారెడ్డి జిల్లా /రామచంద్రపురం మే01(వుదయం ప్రతినిధి): సోమవారం, మే 5, 2025 న సాయంత్రం 4:00 గంటలకు జరుగనున్న బీఎచ్ఈఎల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి సంబంధించి, మెదక్ ఎంపీ రఘునాథన్ రావు ఈ రోజు ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ ఫ్లైఓవర్‌ను కేంద్ర రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు జాతికి అంకితం చేయనున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమవ్వడం వల్ల ట్రాఫిక్ ఉద్ధృతిని తగ్గించడంతో పాటు రోజువారీ ప్రయాణికులకు మెరుగైన అనుసంధానం లభించనుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునాథన్ రావు గారితో ఆమీన్‌పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ బీజేపీ నాయకులు ఎస్. రాకేష్, జి. రాజేశ్వర్, నాగేందర్, కె. రాకేష్ తదితరులు పాల్గొన్నారు. గౌరవ ఎంపీ



గారు మాట్లాడుతూ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ పనులను పరిశీలించి నిర్మాణం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఎంపీ మరియు నాయకులు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి గడ్కరీ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఫ్లైఓవర్ స్థానిక అభివృద్ధికి పెద్ద ఉత్సాహాన్ని కలిగించిందని పేర్కొన్నారు.

# జిల్లాలో బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేస్తాం

**నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షునిగా చెవ్వ ప్రమోద్ ఎన్నిక బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు**



నాగర్ కర్నూల్ మే 02 (వుదయం ప్రతినిధి) జిల్లా బిజెపి నూతన మండల అధ్యక్షులను శుక్రవారం నాడు బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు ప్రకటించడం జరిగింది. జిల్లా సంస్థ గత ఎన్నికల సహా ఇన్చార్జ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని సంస్థగతంగా పార్టీని పటిష్ట పరచడానికి బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నూతన మండల కమిటీలను ఏర్పాటు చేశామని జిల్లా పూర్తి కమిటీ త్వరలో పూర్తి చేస్తామని అన్నారుదేశంలో జనగణన తోపాటు కులగణన చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం.. ఇంతటి నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.
స్వతంత్ర భారతదేశంలో 58 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ,ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత ముసలికన్నీరు కారుస్తున్నారు ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు.బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ఈ దేశ ప్రధానమంత్రిని చేసింది.
కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. ముసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది. ఇది హర్షణీయం. ఓబీసీలకు గొప్ప గుర్తింపు. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీ గారికి కేంద్ర కేబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు. బిజెపి ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని ఇది నిరూపించిందని అన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా ముస్లిం సోదరుల ర్యాలీ

కామారెడ్డి జిల్లా మే01(వుదయం ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఘోరమైన సంఘటనపై మద్నూర్ మండల కేంద్రం లో ముస్లిం సోదరులు తీవ్రంగా స్పందించారు. శుక్రవారం జామ మస్జీద్ నుండి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. మానవత్వంపై దాడులను ఖండిస్తూ, గాంధీ చౌక్ వద్ద చని పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దాడులకు పాల్పడిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే దాడుల్లో మృతి చెందిన వారికి పలువురు



ముస్లిం పెద్దలు, యువత సంతాపం ప్రకటించారు. ఈ నిరసన ర్యాలీలో హిందూ సోదరులు ధరాస్ సాయిలు, పాకాలవార్ విజయ్ కృష్ణ పటేల్ తెప్ప తుకారం జి లక్ష్మణ్ తదితరులతో పాటు ముఖ్య ముస్లిం సోదరులు మజీద్ సాదార్ ఎజాజ్ హైమద్, యాసీన్ ఇస్మాయిల్, భగవాన్ షకీల్, హజీం, అస్లాముద్దీన్, ఖాజా మియ, రైస్ కాన్ బషీర్, ముస్లిం పెద్దలు చిన్నారులు తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



పెద్దవంగర,మే 2 (వుదయం ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ బీజేపీ శ్రేణులు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ తో కలిసి మహబూబాబాద్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు మట్లాడారు. జనాభా కుల గణన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనది అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పరంగానే కాకుండా విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో కూడా ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. దాంతో పాటుగా వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కేవలం రెండు శాతం జనాభా ఉన్న అత్యధిక ధనవంతుల నుండి దేశం మధ్య తరగతి ప్రజల చేతుల్లో పాలించబడుతుందని, తద్వారా దేశం ప్రపంచంలోనే అత్యంత బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి సోమయ్య, బొచ్చు సురేష్ యాదవ్, మండల నాయకులు జాటోత్ శంకర్, వెంకన్న, షోషల్ మీడియా కో కన్వీనర్ కట్టోజు భాస్కర్, బూత్ అధ్యక్షులు బొట్టుమంచి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన చరిత్రలో నిలిచిపోయే నిర్ణయం

**దేశవ్యాప్త కుల గణన సందర్భంగా కుల సంఘాల పెద్దలను సన్మానించిన బిజేపి జిల్లా మాజి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి**



అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో కుల సంఘాల పెద్దలకు సన్మానంచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి ప్పాల్గొన్ని మాట్లాడుతూ భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఏ ప్రభుత్వం ఏ ప్రధాని ఏ నాయకుడు తీసుకొని సంచలన నిర్ణయం చరిత్రలో నిలిచిపోయే చారిత్రాత్మకమైన నిర్ణయం కుల గణన మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకోవడం భారతదేశం సంతోషించదగ్గ విషయం అని అన్నారు ఎందుకంటే అన్ని రంగాలలో వెనుకబడినటువంటి బీసీ కుల సంఘాలు ఈరోజు ఈ కుల గణన వలన భవిష్యత్తులో చట్టసభలలో కాని,ఆర్థికంగా గాని స్థానిక ఎన్నికల్లో గాని రాజకీయంగా గాని బీసీ కులగనన వలన మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. 85 కోట్ల బీసీ జనాభా కు వెనుకబడిన వర్గానికి విద్య, వైద్య అనేక రంగాలలో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కుల గణన గతంలో 50ఏళ్లు దేశం లో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కులగనన చేయలేదని విమర్శించారు. బీసీలు కేవలం ఓట్లకు మాత్రమే పని చేస్తారా మరి ఎందుకు కులగనన చేయలేక పోయినదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేసిన దానివల్ల ఒరిగింది ఏమీ లేదు, ఎందుకంటే నేరుగా వెళ్లి ప్రజల ఇంటి దగ్గరకు వెళ్లి కుల గణన చేయలేదు, వారు పట్టణాలలో మాత్రమే ఉండి తప్పుడు లెక్కలు చూపించి ఆ గణన తప్పులతడకగా మారిందే తప్ప సర్వే ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈరోజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ గతంలో చెప్పిన విధంగా కచ్చితంగా బీసీ కులగనన చేసి చారిత్రాత్మక నిర్ణయమని చెప్పాలని అన్నారు. అందుకే ఈరోజు బిజెపి పార్టీ ఆఫీసులో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఆదేశాలు, పాలమూరు ఎమ్ పి.బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు డీకే అరుణమ్మ సూచన మేరకు అయిజ మండలంలో ఉన్న అన్ని కుల సంఘాల పెద్దలకు స్వీట్లు పంచి సన్మానించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల దేశంలో బీసీలకు చాలా అవకాశాలు వస్తాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి. మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బూత్ అధ్యక్షులు రాజశేఖర్ ,రఘు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఐక్యతతోనే హక్కుల సాధన

**జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ పటేల్ - మున్నూరుకాపు కాసిపేట మండల కమిటీకి ఘనంగా సన్మానం**





కాసిపేట, ఏప్రిల్ 2 (వుదయం విలేకరి) మున్నూరు కాపులు ఐక్యంగా ఉండాలని, ఐక్యతతోనే హక్కుల సాధన జరుగుతుందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ స్పష్టం చేశారు. శుక్రవారం కాసిపేట మండలం దేవాపూర్ లోని సల్పాలవాగు సమీపంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్నూరు కాపు నూతన కమిటీ సన్మాన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్ తో కలిసి హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులు అంతా ఐక్యంగా ఉండి కావాల్సిన హక్కులను సాధించుకోవాలన్నారు. మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతి ఏడాది బుక్స్ అందించడం జరుగుతుందని,
పేదింటి యువతి పెళ్లికి మంగళ సూత్రాలు అందించడం జరుగుతుందన్నారు. పేదలకు సంఘం తరుపున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం కాసిపేట మండల మున్నూరు సంఘం నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్ ను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్, మండల అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్, మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం తిరుపతి పటేల్, జిల్లా యూత్ అధ్యక్షుడు తేంద్ర శ్యామ్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి ఇంగు నారాయణ పటేల్, గౌరవాధ్యక్షులు అగ్గు శ్రీనివాస్ పటేల్, సిద్దం బాపు పటేల్, ఉపాధ్యాక్షులు మచ్చ ఆశోక్ పటేల్, మడిపల్లి తిరుపతి పటేల్, సిద్ధం రాములు పటేల్, కోశాధికారి పానగంటి రాజేందర్ పటేల్, సంయుక్త కార్యదర్శి సూరం కిషన్ పటేల్, పానగంటి తిరుపతి పటేల్, గుర్రాల వేణు పటేల్, పానగంటి అశోక్ పటేల్. పులుగం మల్లేశ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో నృత్య ప్రదర్శన చేసిన నటరాజ కళాక్షేత్రం కళాకారులు

జన్నారం, మే 2(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలోని నటరాజ కళాక్షేత్రం నృత్య కళాకారులు మలేషియా లో భరతనాట్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా ఆరుద్ర నృత్య సమర్పణం వారి ఆధ్వర్యంలో మలేషియాలోని



కౌలాలంపూర్ లో గత నెల 27న భరతనాట్య ప్రదర్శనను ఏర్పాటు చేయగా ఇందులో డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్, చిన్నారులు పాల్గొని భరతనాట్యాన్ని ప్రదర్శించి జన్నారం మండలం పేరును, నటరాజ కళాక్షేత్రం కళాకారుల ప్రతిభను దేశ విదేశాలలో చాటి అందరితో శభాష్ అనిపించుకున్నారు.

# కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్ మే01(వుదయం ప్రతినిధి): కాలనీల అభివృద్ధిలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ప్రభుత్వానికి తోడ్పాటు అందించడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శాంతినగర్ శ్రీ నగర్ జంట కాలనీల యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాడు కాలుష్యానికి చిరునామాగా నిలిచిన పటాన్చెరు పట్టణం నేడు శరవేగంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్,
సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, నర్రా బిక్షపతి, కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు

ధర్మపురి మే 02(వుదయం విలేకరి): జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామివారి



ఆలయంలో శ్రీ ఆదిశంకరాచార్యు ల వారికి,శారదా దేవికి వేద పండితులు పాలేపు. ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తరం పూజ , మన్యసూక్తం ,దుర్గా సూక్తం , పంచోపనిషత్ లతో అభిషేకం , హారతి మంత్రపుష్పం కార్యక్ర మములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక వేదపండితులు పనతుల వెంకటరమణ శర్మ ,కాసర్ల వంశీ కృష్ణ,సీనియర్ అసిస్టెంట్ అలు వాల శ్రీనివాస్,అర్చకులు ద్యావల్ల విశ్వనాథ శర్మ ,సాయికుమార్, అభిషేకం పురోహితులు బొజ్జ. రాజగోపాల్, ధర్మకర్త మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధర్మపురి నృసింహుని నవరాత్రోత్సవాలు ప్రారంభం



ధర్మపురి మే 02(వుదయం విలేకరి): ప్రాచీన పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి నవరా త్రోత్సవాలు నేటి నుండి ప్రారంభ మవుతాయని ఆలయ కార్యనిర్వా హణాధికారి సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 3 నుండి మే 11 వరకు స్వామి వారి నవరాత్రి ఉత్సవా లను జరుగుతాయని మే 7 న సహస్ర కళాభిషేకం,మే 8న చందనోత్సవం, మే 9న అన్నకూటోత్సవం,పల్లవో త్సవం, 10న లక్ష్మీ తులసి అర్చన,11న నృసింహ జయంతి స్తంభో ద్భవకాలం, విశేష పూజలు జరుగుతాయని, నవరాత్రోత్సవా లకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం చల్లని మంచినీరు, విద్యుత్ దీపాలంకరణ, ఇతరత్ర ఏర్పాట్లు చేశామని ఈ ఓ తెలిపారు.

# ఇందిరమ్మ లబ్దిదారులతో సమావేశం



బెల్లంపల్లి, మే2 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని గోపాల్ నగర్ గ్రామ పంచాయతీ లోని ఇందిరమ్మ లబ్దిదారులతో తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడిఓ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు లబ్దిదారులతో మాట్లాడుతూ ఆర్థికంగా లేని వారికి సిమెంట్, స్టీల్ క్రెడిట్ ఇచ్చి ఇల్లు నిర్మించేందుకు కృషి చేస్తామని ఇండ్లు మంజూరైనా లబ్దిదారులు ఇల్లు నిర్మించుకోవాలని అన్నారు.

# ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి

ఖమ్మం, మే01(వుదయం ప్రతినిధి): ఖమ్మం నగరం బ్రాహ్మణ బజారులో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 9-00 లకు ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి జరిగింది. ఈ సందర్భంగా మొదట గణపతి పూజ శంకరాచార్యుల వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి నీరాజనం, మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ జరిగాయి.

## విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం : ఏఈ అంకారావు



వేంసూర్ ఏప్రిల్ 2 (వుదయం ప్రతినిధి) విద్యుత్ ప్రమాదం నుండి రక్షించుకుందాం ఏఈ అంకారావు తెలిపారు. హెచ్ టి , ఎల్ టి ఫ్యూజ్ లు మార్చడానికి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను అనధికారికంగా ఎక్కరాదని, సర్వీస్ వైర్లు, విధిదీపాలను సరి చేసేందుకు ఇతరులు ట్రాన్స్ఫార్మర్ల, విద్యుత్ స్తంభాల పై ఎక్కరాదని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నుండి ఎలా రక్షించుకోవాలి దానిపై అవగాహన కల్పిస్తూ పోస్టర్ను ఏఈ ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది వెంకటేశ్వరరావు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం గుండంపల్లి గ్రామంలో టాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని టాల్ఫారిన్ లు ప్యాడి క్లీనింగ్ మిషన్లు అందుబాటులో ఉంచాలని అలాగే మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నబడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు మల్లాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వన తడుపుల పుష్పలత నర్సయ్య కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రాగటూర్ గ్రామంలో 18 గడ్డివాములు దగ్ధం

### బాధిత కుటుంబాలను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్





అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం లోని ప్రాగటూరు గ్రామంలో రైతుల 18 గడ్డివాములు, 800 పివిసి పైపులు, 3 ఎద్దుల బండ్లు కాలిపోవడం జరిగింది. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేస్తున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్నా అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దోడ్డేప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ సంఘటన స్తలనికి చేరుకోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారు చరవాణిలో అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. తక్షణమే స్పందించి తహశీల్దార్ ప్రభాకర్ ,అర్ ఐ. ప్రాగటూరు గ్రామానికి రావడం జరిగింది.
అధికారులు పంచనామ చేసి బాధ్యులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రమణ, రమేష్, మద్దిలేటి, ఉన్నారు.

## కాసిపేట మోడల్ స్కూల్ లో వేసవి శిబిరం



కాసిపేట మే 2 (వుదయం విలేకరి)కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు విద్యార్థుల కొరకు వేసవి శిబిరం ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు ఈ క్యాంప్ లో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు యోగా, నృత్యం, క్రీడలు, కంప్యూటర్ శిక్షణ, కరాటే మొదలగు విషయాల పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరం 15 రోజుల పాటు కొనసాగుతుందని, ప్రతి రోజూ విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 100 మంది విద్యార్థుల కు అవకాశం కలదని మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా అర్హులని, ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో సంప్రదించి ఈ సమ్మర్ క్యాంప్ నీ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు

## పోస్ట్ మాన్ మల్లం శ్రీనివాస్ పదవి విరమణ



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం వెన్నారం గ్రామనీకి చెందిన పోస్ట్ మెన్ మల్లం శ్రీనివాస్ పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ మండలంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో అయినను
శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లం శ్రీనివాస్
మాట్లాడుతూ నా సర్వీస్ లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ముందుకు సాగానని బాగోద్వేగానికి లోనయ్యారు. భగవంతుడు తనకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని ఆయన తెలిపారు..తన 42, సంవత్సరాల సుదీర్ఘ సేవలో ప్రభుత్వం తరుపున పింఛన్ ఇవ్వకపోవడం చాలా బాధగా ఉందని శ్రీనివాస్ చెప్పారు.. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ అనిల్,
సబ్ పోస్ట్ మాస్టర్ బన్సీలాల్,
తోట సురేష్,ఏలూరు వెంకటేశ్వరరావు,పాల్ జాన్,
అనిల్ కుమార్,ప్రసాద్, రాజ్ కపూర్,సమీర్,జమీర్,అలీ,
రాకేష్, వంశీ, మాజీ సర్పంచ్ బోస్ వేంకన్న, సొసైటీ చైర్మన్ శెట్టి వేంకన్న, మత్స్యశాఖ డైరెక్టర్ వీరేందర్, హుస్సేన్, నాగన్న, నరాటి వెంకన్న, సతీష్ , తదితరులు పాల్గొన్నారు ఉన్నారు

## శిక్ష తప్పించుకుని తిరుగుతున్న జీవిత ఖైదీని పట్టుకున్న కోదాడ పోలీసులు

కోదాడ ,సూర్యాపేట మే 2(వుదయం)సూర్యాపేట జిల్లా, కోదాడ పోలీస్ డివిజన్ పరిధిలోని మఠంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు తిరుపతి, (31) అను అతను 2012 సంవత్సరంలో, రాచకొండ (అప్పటి సైబరాబాద్) కమిషనరేట్ లోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యకిని దారుణంగా హత్య చేసిన కేసులో (క్రైం నంబర్ 427/2012) ప్రధాన నిందితుడిగా అరెస్టయ్యాడు. ఆ తదుపరి, 2015 లో రంగా రెడ్డి జిల్లా 3 వ అదనపు సెషన్స్ కోర్టు విచారణ అనంతరం తిరుపతికి జీవిత ఖైదు శిక్షను విధించారు. ఆ తర్వాత అట్టి శిక్షను అమలు చేసేందుకు తిరుపతిని చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు. జైల్లో సి క్లాస్ ఖైదీగా శిక్షను అనుభవిస్తున్న బొడ్డు తిరుపతి(శిక్షా ఖైదీ నంబర్ 4358) 2019 ఆగస్టు 17వ తేదీన ముప్పై రోజుల పెరోల్ పై విడుదల అయ్యాడు. తిరిగి చర్లపల్లి జైలకు తిరిగిరాకుండా, కోర్టు విధించిన శిక్షను గౌరవించకుండా కావాలనే చట్టం నుండి గత ఆరు సంవత్సరాల నుండి తప్పించుకొని తిరుగుతున్నాడనీ జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్న ఈ కేసు విషయంలో సూర్యాపేట జిల్లా ఎస్పి శ్రీ కె. నరసింహ ఆదేశాల మేరకు, కోదాడ డివిజన్ డీఎస్పీ , శ్రీ ఎం. శ్రీధర్ రెడ్డి ఈ కేసు వివరాలను తిరిగి క్షుణ్ణ%శీ%గా పరిశీలించి, కొన్ని ఆధారాలను సేకరించి, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని, నిందితుడి ఆచూకీ కనుగొన్నారు.ప్రత్యేక పోలీస్ బృందం, సీఐ చరమంద రాజు, ఎస్ఐ బాబు, కానిస్టేబుల్ 3139 ఎం. రామరావు, కానిస్టేబుల్ 3376 శంబయ్య గారితో కలిసి నిందితుడు బొడ్డు తిరుపతిని గుంటూరు పట్టణంలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా, కోదాడ డివిజన్ పోలీసులు చేసిన ప్రత్యేక కృషితో నిందితుడిని పట్టుకొన్న ఈ ఘటన తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వృత్తి నైపుణ్యత, కృషి, పట్టుదల మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించడంలో ఒక ఉదాహరణగా నిలిచిందనీ అన్నారు.

## గురుకుల పాఠశాల కొరకు పట్టువదలని అయిజ అఖిలపక్ష నాయకులు

### జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేత



అలంపూర్ మే 2 ()గత కొన్ని సంవత్సరాల క్రితం ఐజ మండలానికి సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలర పాఠశాల మంజూరు అయింది. కొన్ని రోజులు ఐజ హైస్కూల్ నందు నడిపారు. అక్కడ మిగతా డే స్కాలర్స్ కు ఇబ్బంది కావడం వల్ల ప్రైవేట్ బిల్డింగ్ లోకి మార్చుకుందామని అనుకునే లోపే కొన్ని ఇబ్బందుల వల్ల గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి గ్రామానికి మార్చారు. ఐజ మండలానికి దక్కాల్సిన గురుకుల పాఠశాల ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వల్ల ఇక్కడ విద్యార్థులు,
తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు ఎర్రవల్లి నుండి ఐజ మండల కేంద్రానికి మార్చమని గతంలో మీకు చాలాసార్లు విన్నవించాం,
నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కి, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సంపత్ కుమార్ కి కూడా ఐజకు మార్చమని తెలిపాం. ఐజ లో ఉన్న ప్రైవేట్ బిల్డింగ్ యాజమాన్యం కూడా అంగీకరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెంటు మాట్లాడి ఐజకు గురుకుల పాఠశాలను వెంటనే మార్చుదామని ఈ విద్యాసంవత్సరం నుండి ఇక్కడకు రప్పించే ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను కోరుచున్నామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దోడ్డేప్ప, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు
నాగర దొడ్డి వెంకట రాములు, దండోరా
ఆంజనేయులు, దండోరా హనుమంతు, టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముక్కెరన్న, మాచర్ల ప్రకాష్, రాంబాబు, రమేష్ చారి, కోళ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం దులూరు గ్రామంలోని శ్రీ సీతా రామ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నిర్వహించగా ఎట్టి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాన్ ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆలయ కమిటి సభ్యులు అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ సీతారామచంద్రస్వామి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నల్ల చట్టాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ...





కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో శుక్రవారం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు బారి ర్యాలీని స్థానిక షికారి పెట్రోల్ పంపు నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీఓ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కుట్ర పూరితంగా తెచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణల చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఈ చట్టం ద్వారా ముస్లిం ప్రజానీకాన్ని ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తులకు ఇస్లాం ధార్మిక వ్యవస్థకు అలాగే ఇస్లాం ధార్మిక ఆస్తులైన మస్జీద్ మదర్సాలు దర్గాలు ఖబ్రస్తాన్ ఇస్లాం సామాజిక సేవా సంస్థలకు అన్యాయం జరుగుతుందని ఇలాంటి నల్ల చట్టాలను ముస్లిం సమాజం ఎప్పటికి సమ్మతించరని అన్నారు అలాగే ఈ నల్ల చట్టాలను ప్రభుత్వం రద్దు చేసే వరకు ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు ఈ నల్ల చట్టాలను రద్దు చేసి పాత వక్ఫ్ బోర్డ్ చట్టలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు ముస్లిం ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు

## స్లేట్ పాఠశాల లో ఉచిత అబాకస్ శిక్షణ శిబిరం



జన్నారం, మే 2(వుదయం విలేకరి) స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో వే 1 నుండి 15 వరకు ఉచిత అబాకస్ శిక్షణ శిబిరం నిర్వహించబడుతోందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్లో అబాక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శుక్రవారం రోజున పాఠశాలలో ప్రముఖ అబాకస్ ట్రైనర్ గంగాధర్ పాల్గొని, విద్యార్థులకు అబాకస్ అంటే ఏమిటి, దాన్ని ఎలా నేర్చుకోవాలో, దాని ద్వారా మ్యాథ్సను ఎలా సులభంగా అర్థం చేసుకోవచ్చో వివరంగా శిక్షణ ఇచ్చారు. పేపర్, పెన్ అవసరం లేకుండా లెక్కలు చేయగలిగే పద్ధతులను చేసి చూపించారు. అనంతరం 70 మంది విద్యార్థులకు ఉచితంగా అబాకస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ %ణతీ%. శ్రీకాంత్ రెడ్డి, స్లేట్ ఎక్సలెన్స్ ప్రిన్సిపల్ శ్యామ్లాల్ , ఉపాధ్యాయులు కృష్ణ, తిరుపతి, అనూష, రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు.

## నేటి నుండి బాల విజ్ఞాన మేళా

కోదాడ టౌన్ మే 2(వుదయం)కోదాడ పట్టణం లోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మే 3 వ తేదీ నుండి 15 తేదీ వరకు బాలవిజ్ఞాన మేళా సమ్మర్ క్యాంపు నిర్వహించనున్నట్లు జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర బాధ్యులు షేక్.జాఫర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గొల్లమూడి రమేష్, ఉపాధ్యక్షులు బడుగుల సైదులు తెలిపారు. కోదాడ మండల విద్యాశాఖ, సూర్యాపేట జిల్లా జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలవిజ్ఞాన మేళా సమ్మర్ క్యాంపు ప్రారంభ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. 6 నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సైన్సు ,గణితం, భాష, వ్యక్తిత్వ వికాసం, డ్రాయింగ్ తదితర విషయాలలో ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు.

## ఫహల్గామా ఉగ్ర దాడి బాధాకరం...... మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



కోదాడ టౌన్ మే 2(వుదయం)ఇటీవల జమ్మూకాశ్మీర్ పహల్గామా ఉగ్ర దాడి అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కమిటీ 3వ సాధారణ సమావేశం చైర్ పర్సన్ అధ్యక్షతన నిర్వహించారు. పహల్గామా ఉగ్ర దాడిలో మరణించిన వారికి కోదాడ వ్యవసాయ మార్కెట్ తరపున నివాళు లర్పించి మౌనం పాటించారు.
అనంతరం తిరుపతమ్మ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి దేశంలో బీజేపీ హయాంలో ఉగ్రదాడులు, కుల మత ఘర్షణలు పెరిగిపోయాయని ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అన్నారు. బిజెపి ప్రధాని మోడీ హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశంలో జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమయ్యారన్నారు. హెూమ్ మంత్రి పదవికి అమీషా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో మార్కెట్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ బషీర్, గ్రేడ్ వన్ సెక్రటరీ రాహుల్, డైరెక్టర్లు వీరబాబు, మల్లు వెంకట్ రెడ్డి, చింతకుంట్ల సూర్యం, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెట్ల పంపిణీ...



ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాన్ విచ్చేసి లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యే ఖర్చుతో ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అట్టివారికి కొంతలో ముఖ్యమంత్రి సహాయని ద్వారా పొందే ఆర్థిక సాయం వారు ఆర్థికంగా కృంగిపోకుండా ఉండటానికి కృషి చేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారని తెలిపారు అలాగే రాష్ట్రంలో అమలవుతున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పోలీస్ శిరీష హరిప్రసాద్ తహసిల్దార్ వినోద్ ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ధనంజయ్ రెడ్డి ఎస్సీ సెల్ పంబాల శంకర్ బిసిసి లింగ గౌడ్ మండల కార్యవర్గ సభ్యులు జవాజి రవి వెలిచాల సత్యనారాయణ మండల సోషల్ మీడియా కన్వీనర్ పూనా అశోక్ కథపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ గోదార నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానమునకు

### వెండి ప్లేట్లు బహుకరించిన గ్రీష్మ తండ్రి భద్రయ్య



అలంపూర్ మే 2(విజన్ ఆంధ్ర)హైదరాబాద్ కూకట్ పల్లి వాస్తవ్యులు గ్రీష్మ తండ్రి భద్రయ్య శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానమునకు 340 గ్రాముల బరువు గల రెండు వెండి ప్లేట్లు బహూకరించారు. వీటి విలువ రూ. 34,000 అని వారు తెలిపారని ఆలయల కార్యనిర్వహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ తేలిరజేశారు. దాతలను ఆలయ అధికారులు సన్మా నించారు.

## నిఖా వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల మే 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ నందు కూచినేర్ల మన్సూర్ కుమారుని నిఖా వేడుకలలో పాల్గొన్న గద్వాల శాసనసభ సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ ఏ సి ఎస్. చైర్మన్ సుభాన్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాగేంద్ర యాదవ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థిని సన్మానించిన



జిల్లా కలెక్టర్ బి.ఎమ్ సంతోష్అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి)అయిజ మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. టి. పద్మావతి 585/600 మార్కులతో జిల్లా స్థాయి రెండవ ర్యాంకును సాధించింది. అలాగే మండల స్థాయి మొదటి ర్యాంక్ సాధించినందుకు శుక్రవారం జిల్లా కలెక్టర్ బి ఎమ్.సంతోష్ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత



నల్లబెల్లి, మే 2(వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో ని బస్టాండ్ ఆవరణంలో మహిళ వద్ద గంజాయి పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై గోవర్ధన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం వేణు, విజయ్, రేవంత్ స్వర్ణ లతో నల్లబెల్లి బస్సు స్టాండ్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న సమయం లో ఒక మహిళ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగ ములుగు మండలం సోమ్లా తండా వాసి బానోతు తులసి బాయ్ భర్త పేరు బిచ్య అని తెలిసిందన్నారు. వ్యవసాయం చేయటం వల్ల వచ్చే ఆదాయం సరిపోక ఒరిస్స నుండి గంజాయి తీసుకొచ్చి అవసరం ఉన్న వారికీ ములుగు లో వరంగల్ లో అమ్మేదని ఇదే క్రమంలో సుమారు పదిహేను వేల రూపాయాల విలువ చేసే గంజాయి ని వరంగల్, మొగిలిచర్ల గ్రామంలలో అమ్మటానికి స్థానిక బస్సు స్టాండ్ లో బస్సు ఎక్కి వెళుతున్న క్రమంలో పోలీస్లు ఆ మహిళను పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాట్లు తెలిపారు.

## అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ

నిర్మల్, మే01(వుదయం ప్రతినిధి): నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. వేసవి సెలవులు, శుక్రవారం శుభ ముహూర్తం కావడంతో అమ్మవారి సన్నిధిలో ఆలయ అర్చకులతో తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన హెచ్ఎం

జన్నారం,మే 2(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని కలమడుగు ఉన్నత పాఠశాలలో వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ శిబిరం ఉంటుందన్నారు.



క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని చదువుతోపాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. ఈ నెల 31 వరకు స్థానిక ఫిజికల్ డైరెక్టర్ బోర్లకుంట సాగర్ ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుందని దీనిని అందరూ సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.రమేష్, రాజేందర్,తిరుపతి,లక్ష్మణ్,ముత్తె తిరుపతి, బాపురావు, కిషన్ గౌడ్,విద్యార్థులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి మే 02 (వుదయం విలేఖరి) కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



ఈ సందర్భంగా ఆయనకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికిన ప్రత్యేక అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మధిర మార్కెట్ యాడ్ ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి:

**మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**



మధిర మే 2 (వుదయం ప్రతినిధి) మధిర వ్యవసాయ మార్కెట్ ప్రధాన కార్యాలయం నందు శుక్రవారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మార్కెట్ సెక్రెటరీ చంద్రశేఖర్ తో కలిసి మార్కెట్ కమిటీ 2024-25 అర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా సంభందింత ఆదాయ వ్యయాలు వివరాతో కూడిన రికార్డులను పరిశీలించి జరిగిపోయిన సంవత్సరం కన్నా వచ్చే ఆర్థిక సంవత్సరం అధిక ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ ను ఆదేశించారు.

## అబాకస్ తో గణితం సులువుగా నేర్చుకోవచ్చు



జన్నారం, మే 2(వుదయం విలేకరి) అబాకస్ పద్ధతితో గణిత సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చని అబాకస్ శిక్షకులు గంగాధర్ అన్నారు. జన్నారం మండలంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అబాకస్ పద్ధతి ద్వారా గణిత శాస్త్ర సమస్యలను త్వరగా పరిష్కరించే మెలుకువల గురించి ఆయన అవగాహన కల్పించారు. అబాకస్ ను అర్థం చేసుకుంటే గణిత సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయులు, శిక్షకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు

అలంపూర్ వే 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం తోతినోని దొడ్డి గ్రామం లోని మాజీ ఎంపీటీసీ ఉమేష్ గౌడ తమ్ముడు కుమారుడి వివాహ వేడుకలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జగద్గురు ఆదిశంకరులు



నారాయణపేట టౌన్ మే 02(వుదయం ప్రతినిధి) జగద్గురు ఆదిశంకరా చార్యుల జయంతిని పురస్కరించుకొని శంకర సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి మహోత్సవాలను దేవ్ జి నివాసంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారి ఉత్సవమూర్తికి మహా పంచామృతాభి షేకం, శ్రీ శారద భజన మండలి ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక లలిత సహస్త్ర నామ పారాయాణం, సామూహిక కుంకుమార్చన అంతకుముందు ఆదిశంకరా చార్యుల ఉత్సవ మూర్తి శోభయాత్ర పల్లకి సేవా నిర్వహించారు. అనంతరం శక్తి పీఠం వ్యవస్థపకులు పూజ్యశ్రీ డాక్టర్ స్వామి శాంతనంద మాట్లాడుతు శంకరా చార్యుల విజయ గాథను వివరిస్తూ సనాతన ధర్మం నేడు నిలబడటానికి మూలకారకుడు జగద్గురుఆదిశంకరులని కొనియాడారు. దేశంలో చతురామన్న యా పితాలను స్థాపించి ధర్మాన్ని రక్షించినధర్మ సంస్థపాణచార్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి ధర్ దీక్షిత్, విద్యాధర్ దీక్షిత్, దీరజ్ దీక్షిత్ ,ఉట్కూర్ శివానంద్ పురోహిత్, ఉట్కూర్ విభావసు పురోహిత్, అర్చకులు వేణు గోపాల్ చార్యులు, పద్మావతి, రాజేశ్వరి మహిళలు భక్తులు

## కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్,మే01వుదయం (ప్రతినిధి): ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 39 మంది అధికారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ లో చలివేంద్రం

**-చలివేంద్రాన్ని ప్రారంభించిన కమర్షియల్ ఇన్స్పెక్టర్,జాఫర్ స్టేషన్ మాస్టర్ సుధీర్ బాబు, మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు**



మధిర, మే 2 (వుదయం ప్రతినిధి) మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం 1 జి ఆర్ పి పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన కమర్షియల్ ఇన్స్పెక్టర్,జాఫర్ స్టేషన్ మాస్టర్ సుధీర్ బాబు, మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు శుక్రవారం ప్రారంభించారు. మధిర సేవా సమితి ఆధ్వర్యంలో రైలు ప్రయాణం చేసే ప్రయాణికులకు మంచినీటి సమస్యను నివారించే కార్యక్రమంలో భాగంగా చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు సేవాసమితి నిర్వాహకులు పల్లపోతు ప్రసాదరావు తెలిపారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన కమర్షియల్ ఇన్స్పెక్టర్,జాఫర్ స్టేషన్ మాస్టర్ సుధీర్ బాబు లు మాట్లాడుతూ మదిర సేవా సమితి వారు చేస్తున్న కార్యక్రమాలు పేదలకు మానసిక వికలాంగులకు ఎంతో ఉపయోగపడేలా ఉన్నాయని వారు చేసే కార్యక్రమాలు బాగున్నాయని మునుముందు మరెన్నో కార్యక్రమాలు చేయాలని తెలిపారు. రైల్వే ప్లాట్ఫారంపై చలివేంద్రాన్ని ప్రారంభించడం గొప్ప విషయం అని దూర ప్రాంతాలు ప్రయాణం చేసే ప్రయాణికులకు ముఖ్యంగా ఎండాకాలం మంచినీటి సమస్యను కలగకుండా ప్రయాణికులకు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బుకింగ్ ఇన్చార్జి భుజంగం, కే కృష్ణ, సూపర్వైజర్ జి వెంకటేశ్వర్లు, జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి మధిర సేవా సమితి సభ్యులు లింగంపల్లి అప్పారావు, చెడే రామకోటేశ్వరరావు, సామినేని రామనాథం,చల్లా సత్యనారాయణ, నేరెళ్ల శ్రీనివాసరావు,షేక్ మౌలాలి, సాధినేని సత్యనారాయణ, గాలి ప్రసాద్, ఒట్టే సైదులు, వేముల నవీన్ కుమార్,వేములపల్లి ప్రసాద్, ఇరుకుళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసి దేశానికే దిక్సూచి గా మారింది

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్**

నారాయణపేట టౌన్ మే 02(వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసి దేశానికే దిక్సూచిగా మారింది అని నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ దూరదృష్టి తో చేసిన కులగణన ఆలోచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి చూపెట్టేందుకు తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేసి కులగణన చేయుటలో చూపించిన చొరువ తో తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా నిలిచేలా చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డిని మనమందరం అభినందిస్తూ ఆశీర్వదించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడం ద్వారా సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో ఎవరెవరు వెనుకబాటుతనం లో ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఇది మోడీ-బీజెపి ఘనతే అని చిలక పలుకులు పలకడం సిగ్గుచేటన్నారు. 11 ఏళ్లుగా కులగనన విషయంలో సాగదీస్తూ వచ్చిన బిజెపి అకస్మాత్తుగా జనాభా లెక్కలతో పాటే కులగణన చేపడతామనేలా జ్ఞానోదయం




కలిగించిన ఆ భగవంతున్ని రాహుల్ గాంధీకి బిజెపిపార్టీ రుణపడి ఉండాలన్నారు. అనంతరం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పి మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్ముని స్మరించుకుందాం అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్ నినాదాలతో వార్డు పర్యటన కొనసాగించారు. కార్యక్రమంలో మనోహర్ ప్రసాద్ గౌడ్ ,కురువ సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం 16 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కమిటీను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి సలీం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వార్డ్ అధ్యక్షునిగా నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మడివాల్ అశోక్, ఉపాధ్యక్షులుగా దీపక్ కళ్యాణి, మిస్కిన్ శంకర్, కార్యదర్శులుగా వంశీ , జి.అశోక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ గా బసనోళ్ల లోకేష్,ప్రత్యేక ఆహ్వానితులు తుల్జారాం, హంసరాజ్, రామ్ రెడ్డి లను ఎంపిక చేశారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా గడ్డం తిప్పన్న**




నారాయణపేట టౌన్ మే 02(వుదయం ప్రతినిధి) భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న సూచించారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులతో కలిసి తిప్పన్న మాట్లాడారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటాయని వివరించారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, అశోక్, చామకూర నగేష్, ఉడ్మలగిద్ద అశోక్ తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం గాలి బీభత్సంతో నేలమట్టమైన వరి పంట పొలాలు.

**-నేలమట్టమైన పంట పొలాలను వెంటనే సర్వే చేయాలి.**
**-నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు ప్రభుత్వం అందించాలి.**
**-గాలి దుమారం వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించాలి.**
**-నేలమట్టమైన పంటను సందర్శించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.**

ఖానాపురం మే 2 (వుదయం ప్రతినిధి)గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం గాలి దుమారం బీభత్సంతో మండలంలోని పలు గ్రామాల్లోని వరి పంట పొలాలు పూర్తిస్థాయిలో నేలమట్టమైన పంటలను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి నేలబారిన రైతన్నల పంట పొలాలను సందర్శించి నేలమట్టమైన పంట పొలాలకు ఎకరాకు 25వేల రూపాయల పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ నష్టపోయిన రైతులకు తెలిపారు. మండల కేంద్రంతోపాటు మనుబోతులగడ్డ, బండమీదిమామిడితండా, రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాల్లో పూర్తిగా నేలమట్టమైన వరి పంటలను మాజీ ఎంపీపీ శుక్రవారం పరిశీలించి నీలమట్టమైన వరి పంట పొలాల రైతులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో గత రాత్రి కురిసిన అకాల వర్షం గాలి దుమారం భీభత్సంతో తీరా చేతికొచ్చిన వరి పంట పొలాలు గాలి వర్షంతో నేలబారిపోయాయని తక్షణమే ప్రభుత్వం మేలుకొని వర్షము గాలి బీభత్సంతో నేలమట్టమైన పంట పొలాలతోపాటు ఇతర పంటలను పారదర్శకంగా అధికారులచె సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు

# అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతుల ఎకరాకు 25000 ఇచ్చి ఆదుకోవాలి.

-తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.
-పంట నష్టపరిహారం పై స్పందించని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు.
-బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులకు అండగా నిలబడాలి.
-నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

నర్సంపేట మే 2. (వుదయం ప్రతినిధి)నర్సంపేట డివిజన్లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి మరియు గాలి బీభత్సానికి కోతకు వచ్చిన వరి మరియు ఇతర పంటలు నేలమట్టం కావడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందని పంట కోత సమయంలో జరిగిన నష్టం రైతును మానసికంగా కృంగదీసిందని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ కొన్నిచోట్ల కోతలు పూర్తి చేసుకుని అమ్మకానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్న రైతుల ధాన్యం వర్షానికి తడవడం జరిగింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలి, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25000 చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఖానాపురం మండలంలో గత పది రోజుల క్రితం కురిసిన వర్షానికి పంట



నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో నేను పరిశీలించి అధికారులకు విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేదు, రైతులను పట్టించుకునే స్థితిలో గెలిచిన ప్రజాప్రతినిధులు గాని అధికారులు గాని లేరని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు రోడ్ల పైన ధర్నాలు చేసిన ప్రభుత్వం చలనం లేదు. పోలీసులచేత అరెస్టు చేయించారు తప్ప రైతులకు మాత్రం భరోసా ఇవ్వలేకపోయారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరిశీలించి రైతులకు భరోసా ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా కార్యకర్తలు పిలుపునిచ్చారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు...

జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (మే 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు పబ్లిక్ మీటింగ్ లు, సభలు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు

# మొబైల్ ఫోన్ పోయిన చోరికి గురైనా %షఖఖ.ఎవఅతీ.స్తృశీజ.ఱఅ% సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి...

-జిల్లా పరిధిలో పోగొట్టుకున్న చోరికి గురైన 20 లక్షల విలువ గల 102 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత...
-సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) సెల్ ఫోన్ పోయిన చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ (%జజు×=%) ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న చోరి గురైన 102 మొబైల్ ఫోన్లను (సుమారు 20 లక్షల విలువ గల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తి గత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు పోయిన లేదా చోరికి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ (%జజు×=%) వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు సిఈఐఆర్ (%జజు×=%) వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు



సిఈఐఆర్ (%జజు×=%) ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు ఈసందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సిఈఐఆర్ (%జజు×=%) టీం ఆర్ఎస్ఐ కృష్ణ హెడ్ కానిస్టేబుల్ మహముద్ కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్ మల్లేశం లను జిల్లా ఎస్పీ అభినందించారు ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీకి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు సైబర్ మోసాలపైప్రజలు అప్రమత్తంగా ఉండాలిలి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడీ కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించవద్దన్నారు మందిరని ఇంటర్నేషనల్ కాల్స్ కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు అజ్ఞాత వ్యక్తులకు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని డ్రగ్స్ కేసు అని ఉగ్రవాదులతో సంబంధాలని బెదిరించగానే భయపడి డబ్బులు బదిలీ చేయొద్దని సూచించారు ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్లను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ ఆర్ఎస్ఐ కృష్ణ సిఈఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహముద్ కానిస్టేబుల్ అజర్ మల్లేష్ పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏనుగు మనోహర్ రెడ్డి





కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం దులూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ పంచాహ్నిక బ్రహ్మోత్సవాలకు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు శాల్వాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఏనుగు మనోహర్ రెడ్డి తో పాటు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆకుల లక్ష్మీ నారాయణ-అందాలమ్మ మాజీ సర్పంచ్ అండ్ మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సౌజన్య- గంగాధర్ మిట్టపెల్లి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ మగ్గిడి రాజేందర్ జూపాక మహేష్ మేడిపెల్లి రాజారెడ్డి గడ్డం అరుణ్ పడాల వెంకటేష్ శ్రీకాంత్ గంగా రెడ్డి రాజేష్ మారంపెల్లి నరహరి అండ్ శ్యామ్ విజయ్ యాదవ్ దేవరాజు గ్రామ అభివృద్ధి కమిటీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వివిధ రంగాల్లో ఉత్తమ పదవులు చేపట్టిన పద్మశాలీలు...



కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) పద్మశాలి కుల్సోృతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో శుక్రవారం కోరుట్ల పట్టణ పద్మశాలీలు వివిధ రంగాలలో ఉన్నత పదవులు చేపట్టిన సందర్భంగా సంఘ పక్షాన వారిని సన్మానించారు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 2వ వైస్ డిస్టిక్ గవర్నర్ గా గెలుపొందిన ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక చంద్ర ప్రకాష్ అలాగే లయన్స్ క్లబ్ మెక్లో కేబినెట్ మెంబర్ ఆడెపు మధు కోరుట్ల బార్ అసోసియేషన్ ఉ పాధ్యక్షులుగా గెలుపొందిన న్యాయవాది కస్తూరి రమేష్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది చింతకింది ప్రేమ్ కుమార్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గోనె రాజేష్ ఖన్నా కోరుట్ల కెమెరా క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన తడక సత్యనారాయణ కోరుట్ల పట్టణంలో గల అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తగా ఎన్నికైన కటుకం దివాకర్ లను సన్మానించారు ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ టి ఆర్ ఓ ఎస్ కార్యదర్శి జిల్లా ధనుంజయ్ గడ్డం మధు ముల్క ప్రసాద్ ముంజె సంఘ ఉపాధ్యక్షులు జిల్లా శేఖర్ ఆడెపు నరేష్ టీచర్ కైరంకొండ ఎంబేకె సత్యనారాయనల్ల రమేష్ తడక రాజేంద్రప్రసాద్ సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్ కోశాధికారి అండె రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఎక్కల్ దేవి రాంచందర్ గాజుల మధు యువత కోశాధికారి రుద్ర విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు...

-ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు...
-ఈనెల 5 నుంచి 20 వతేదీ వరకు 28 మండలాల్లో భూభారతి...
-నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు...
-జిల్లా కలెక్టర్లు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్...
-రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





జగిత్యాల మే 02 (వుదయం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్ధిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలో పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి ఇందిరమ్మ ఇండ్లు నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు ఎస్పి లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు లిస్ట్-1 లిస్ట్-2 లిస్ట్-3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు లి5 నుంచి 20వ తేదీవరకులి గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీ వరకు పరిష్కరించాలని పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పాల్గొన్నారని 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని అసైన్డ్ ల్యాండ్ లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు పట్టా ఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు లినీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లులి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందు కోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పరీక్షా కేంద్రాల్లో త్రాగు నీరు తోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ ఎమ్మార్వోలు ఎంపీడీవోలు సంబంధిత పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి...



కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల జూనియర్ కళాశాల మోడల్ స్కూల్ ఇంటర్ పరీక్ష ఫలితాలపై కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్లకల్వకుంట్ల సంజయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన గురుతరమైన బాధ్యత అధ్యాపకులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడం బాధాకరమన్నారు ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్న విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషించాలన్నారు మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాపకులను మందలించారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని పేర్కొన్నారు అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని కళాశాలలో మౌలిక సదుపాయాలు లేవని పలువురు అధ్యాపకులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని అవసరమైన బాత్రూమలు మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు ఈసమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ కోరుట్ల మెట్పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే భవిష్యత్తుకు మంచి పునాది



జన్నారం, మే 2(వుదయం విలేకరి) చదువుకుంటేనే భవిష్యత్తుకు మంచి పునాది అవుతుందని జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నైనాల తిరుపతి అన్నారు.తపాలాపూర్ జడ్పీ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా శు క్రవారం రోజున పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టెన్త్ టాపర్లుగా నిలిచిన కొండ్ర రస్మిత- 535, ధ్యావనపెల్లి అభినయ-517, సులిగొండ సాత్విక-516 లను ఉపాధ్యాయులు గ్రామస్తుల సమక్షంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మురళీధర్, గ్రామ నాయకులు కమ్మల విజయధర్మ, ఆకుల సత్యనారాయణ, సుతీల, కవిత శ్రీనివాస్, శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్భంగా మొక్కకు ప్రాణం.. మొక్కనాటి వేడుకలు..



మెట్ పల్లి మే 02 (వుదయం విలేఖరి) తన జన్మదినం సందర్భంగా మొక్కకు ప్రాణం పోసి ఆదర్శంగా నిలిచారు మెట్పల్లి పట్టణానికి చెందిన మహ్మద్ అజీమ్ మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ జన్మదినం శుక్రవారం ఉండగా వినూత్నంగా తన జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భావించి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద డివైడర్ ల మధ్య మొక్కను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచారు నేటి యువత జన్మదినం వివాహ వార్షికోత్సవం లాంటి వేడుకలకు దుబారా ఖర్చులు చేయకుండా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బియ్యదబ్బాజీ (బజేయు) ప్రింట్ మీడియా మెట్పల్లి గౌరవాధ్యక్షులు ఆగ సురేష్

# గూడ శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి మే 02 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా శ్రీకాంత్ రెడ్డి తండ్రి భూమారెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో రెస్టు తీసుకుంటున్న సందర్భంగా శుక్రవారం గూడ శ్రీకాంత్ రెడ్డి స్వగ్రామానికి వెళ్లి వారి తండ్రి భూమా రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ పరామర్శలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ మే 02(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాకు నూతన జిల్లా జడ్జ్ గా వచ్చిన బోయ శ్రీనివాసులు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోర్టు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు

# మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె సన్నాహక పోస్టర్ ఆవిష్కరణ



మధిర మే 2 (వుదయం ప్రతినిధి) మధిర డిపో జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల మే 7వ తేదీన మొదటి డ్యూటీ నుండి జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్ను ఖమ్మం రీజియన్ జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సిబ్బందిపై అధిక ఫన్నీ భారాలు తగ్గించాలని, బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ కారణంగా నిరపారాదులైన డ్రైవర్లను శిక్షించరాదని వారిని వైద్య పరీక్షలకు పంపాలని మహాలక్ష్మి పథకం అమలు జరిగే తప్పులకు సిబ్బందిని అక్రమంగా శిక్షించరాదనన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, కారుణ్య నియామకాలు రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అద్దె బస్సుల మరియు ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, పిఎఫ్, సిసిఎస్ నుండి యాజమాన్యం వాడుకున్న డబ్బులను వడ్డీతో సహా చెల్లించాలని ఔట్సోర్సింగ్ కాంటాక్ట పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, సహాయ కార్యదర్శి ఎం రామచంద్ర రావు , రీజియన్ నాయకులు లాజర్,మధిర డిపో అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు , ఎం గోపాలరావు, జెవి కృష్ణారావు ,జేఏసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సుంకరి రంబాయమ్మ ను ప్రభుత్వం ఆదుకోవాలి..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) గురువారం రాత్రి సమయంలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.. డోర్నకల్ మండలం తోడేళ్ళగూడెం గ్రామన్నికి చెందిన సుంకరి రంబాయమ్మ, ఈదురుగాలుల బీభత్సవానికి ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపడ్డాయి ఇంట్లో ఉన్న విలువైన సామాన్లు పూర్తిగా నేలమట్టం కావడంతో రంబాయిమ్మ కన్నీటి పర్వతమయ్యారు.. సుమారు లక్ష రూపాయలు వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని రాంబాయిమ్మ తెలిపారు.. అరుకాలంలో రూపాయి రూపాయి పోగుచేసుకోని, ఇంటిని నిర్మించుకొని కూలినాలి, చేస్తూ ఒంటరిగా జీవనం సాగిస్తున్న రాంబాయమ్మకు ప్రకృతి వలయానికి సర్వం కోల్పోయింది దిక్కు తోచని స్థితిలో ఉన్న రంబాయిమ్మను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు...

# భారీ వర్షం గాలి దుమారంతో మండల వ్యాప్తంగా 12 స్తంభాలు విరిగిపోయాయి.

### అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం. తక్షణమే స్పందించిన విద్యుత్ శాఖ అధికారు.

ఖానాపురం మే 2 (వుదయం ప్రతినిధి) మండల కేంద్రం తోపాటు మండలంలోని పలు గ్రామాలలోని గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం గాలి దుమారం భీభత్సంతో 12 స్తంభాలు నేలకొరిగి విరిగిపోయాయి. అర్ధరాత్రి నుంచి తెల్లవారు వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ఉదయమే తక్షణమే స్పందించిన విద్యుత్ శాఖ డిఈ తిరుపతి వెంటనే విద్యుత్ అధికారులు సిబ్బందితో కలిసి అంతరాయం ఏర్పడిన విద్యుత్ లైన్లను పరిశీలించి తక్షణమే విద్యుత్ వైర్లను తొలగించి కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను ఉదయం నుంచి పునరుద్ధరణ చేశారు. అలాగే విరిగిపోయిన స్తంభాల వద్ద నూతన స్తంభాలను ఏర్పాటు చేసి సాయంత్రానికెళ్ళ పూర్తిస్థాయిలో విద్యుత్ మరమతులు చేసి అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో సరఫరా చేస్తామని తెలుపుతూ ఆయా గ్రామాల రైతులు ప్రజలు విద్యుత్ శాఖ వారికి సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు డిఈ తెలిపారు. ఈ



కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడి రాజేష్, ఏఈ మంగమ్మ, లైన్మెన్ దేవేందర్ రావు, అన్మెన్ రాజు, సిబ్బంది ఆయా గ్రామాల నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన రాహుల్ గొప్పేమి కాదు..

### ఆ నిర్ణయం సుష్మా స్వరాజ్ దే
### బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్

నారాయణపేట టౌన్ మే 02(వుదయం ప్రతినిధి) దేశంలో కులగణన కాంగ్రెస్ రాహుల్ గొప్పేమి కాదని అధి బిజెపి స్వర్గీయ నేత సుష్మా స్వరాజ్ దేనని నారాయణపేట బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సానుకూలమైనటువంటి మార్పు బీసీల అభ్యున్నతి మహిళా సాధికారత తోనే సాధ్యమని తలచిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టబోతున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ ధన్యవాదాలు తెలిపారు. 2010 లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మన్మోహన్ సింగ్ కు బిజెపి ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ 2010 ఆగస్టు 6న వ్రాసిన లేఖలో కుల గణన చేపట్టాలని చెప్పినా కూడా బీసీల హక్కులను కాల రాయ దానికి కేవలం జనగణన మాత్రమే చేపట్టడం జరిగిందనీ అన్నారు. కుల గణన ఆలోచన, ఘనత సుష్మా స్వరాజ్ గారిదేనని తెలియని తెలంగాణ ప్రభుత్వం ఈ ఘనత మాదేనని చెప్తూ కేవలం ఒక వర్గానికి మేలు చేయడానికే ఓట్ల గణన చేసి దాన్ని కులగణన గా చిత్రీకరించి జబ్బలు చరుచుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్తాన్ బంగ్లాదేశ్ నుండి అక్రమ చొరబాటు దారులను వెతికి వెనక్కి పంపే ఆదేశాల తర్వాత ప్రతి రాష్ట్రంలో



లక్షల సంఖ్యలో పట్టుబడుతున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న ఈనిర్ణయం అత్యవసరమని ప్రజలందరూ కూడా జాతీయ జనగణన కులగణను స్వాగతిస్తున్నారని అన్నారు

# ఈదురుగాలులతో కొప్పుల ఉప్పలయ్య మామిడి తోట నేలమట్టం

### రెండు లక్షల రూపాయలు ఆస్తి నష్టం



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలంలో రాత్రి ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.. గాలి తీవ్రతకు వృక్షాలు విద్యుత్ స్తంభాలు నేల కూలి పలుచోట్ల విద్యుత్ సరఫరా, రాకపోకలు నిలిచిపోయింది డోర్నకల్ మండలం చిలుకోడు సొసైటీ సెంటర్ లో వరిదాన్యం తడిసి ముద్ద అయ్యాయి..వెన్నారం గ్రామానికి చెందిన కొప్పుల ఉప్పలయ్య, నాలుగు ఎకరాల మామిడి తోటలో రెండు ఎకరాల మామిడి తోట నేలమట్టం కావడంతో రైతు కొప్పుల ఉప్పలయ్య కన్నీటి పర్వతమయ్యారు, సుమారు రెండు లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఉప్పలయ్య తెలిపారు..మామిడి తోట సైతం నేల మట్టం కావడంతో రైతు కన్నీరు పర్వతమయ్యారు...15, సంవత్సరాలు నుండి ఆరు కాలంలో కష్టపడి పెంచిన మామిడి తోట రాత్రికి రాత్రే నేల మట్టం కావడం చాలా భాదగా ఉందని తెలిపారు.. వెంటనే వ్యవసాయ అదికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు..

# రాజ్యాంగం ప్రతి ఒక్కరి హక్కు...

### –రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత...
### –ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విచ్చేశారు ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి భారతీయుని సమాన హక్కులు కల్పిస్తూ రాజు పేద ధనిక బడుగు బలహీన వర్గాల తారతమ్యాలు లేకుండా హక్కులు చట్టం అందరికి సమానమేనని హక్కుల సాధనకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఎప్పుడు కూడా రాజ్యాంగానికి కట్టుబడి ఉందని చిన్న పెద్ద తేడా లేకుండా రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను అందరికీ పంచడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు కానీ కొందరు వ్యక్తులు కొన్ని పార్టీలు తమ స్వలాభం కోసం రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని అలాంటి చర్యలను ప్రజలు గమనించి మన రాజ్యాంగాన్ని మన బాధ్యతగా రక్షించుకోవాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస తో పాటు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ పీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ వెలిచార సత్యనారాయణ లింగారావు జ్ఞాపనందు శేఖర్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ధనుంజయ్ రెడ్డి ఎస్సీ సెల్ పంబాలశంకర్ బీసీ సెల్ లింగ గౌడ్ మండల కార్యవర్గ సభ్యులు జవాజి రవి మండల సోషల్ మీడియా కన్వీనర్ పూనా అశోక్ కథలాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి మునిసిపాలిటీ అధ్యక్షులుగా ప్రమోద్ కుమార్



నాగర్ కర్నూల్ మే 02(వుదయం ప్రతినిధి) జిల్లాలో భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు అన్ని మండలాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు తెలిపారు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చాలా మండలాలలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తాజాగా పది మండలాలకు అధ్యక్షులు నియమించడం జరిగిందని వివరించారు. మునిసిపాలిటీ అధ్యక్షుడిగా ప్రమోద్ కుమార్ ను నియమించినట్లు వివరించి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలకపల్లి మండల అధ్యక్షులుగా చిన్నారెడ్డి తిమ్మాజిపేట మండల అధ్యక్షుడు యశ్వంత్ నాగర్ కర్నూల్ రూరల్ అధ్యక్షుడు లోమేశ్వర్ రెడ్డి అచ్చంపేట రూరల్ అధ్యక్షులుగా జ్యోతి లింగాల అధ్యక్షులుగా నవీన్ చారకొండ అధ్యక్షుడుగా కృష్ణ బల్మూరు అధ్యక్షులుగా బాలస్వామి పాదర అధ్యక్షులుగా రవి, అమ్రాబాద్ అధ్యక్షుడిగా శ్రీనివాసులను నియమించినట్లు తెలిపారు. ఈనెల 15 లోపు గ్రామాలలో బూతు కమిటీలను ఏర్పాటు చేసిన ఉద్యమ కార్యాచరణను తీవ్రతరం చేస్తామని తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు...



మెట్ పల్లి మే 02 (వుదయం విలేఖరి) టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలు పట్టణంలో నిర్వహించారు మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐ జే యూ) ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్ గౌరవాధ్యక్షులు ఆగ సురేష్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్ కె మక్సూద్ సహాయ కార్యదర్శి పింజరి శివ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియొద్దీన్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అఫ్రోజ్ పానిగంటి మహేందర్ కుర్ర రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ కి వినతి పత్రం అందజేసిన జన్నారం మండల అభివృద్ధి కమిటీ



జన్నారం, మే 2(వుదయం విలేకరి) అదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గేడెం నగేష్ ను జన్నారం మండల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశారు. శుక్రవారం రోజున వారు ఆదిలాబాద్ లో ఎంపీని కలిసి జన్నారం మండలంలోని పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ముంబయి నుండి నిర్మల్ మీదుగా ఖానాపూర్ వరకు ఉన్న జాతీయ రహదారినీ కడెం జన్నారం దండేపల్లి మీదుగా లక్షెట్టిపేట వరకు పొడగించాలనీ,జన్నారం మీదుగా భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలనీ,మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి త్వరగా మంజూరు చేయాలంటూ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని వారు సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ మే 5న కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్లి మంజూరు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీరాముల కొండయ్య, కో కన్వీనర్ కోడూరి చంద్రయ్య, బీసీ సంఘం అధ్యక్షులు గూడ అశోక్, పెరక సంఘం అధ్యక్షులు ఎంబడి సత్తన్న, ప్రముఖులు మేనేని శ్రీనివాస్ రావు, ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు షబ్బీర్ పాషా, మైనారిటీ నాయకులు షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆదిశంకర చార్యుల జయంతి



జన్నారం, మే 2(వుదయం విలేకరి) జన్నారం మండలంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున అఖిలభారత విశ్వకర్మ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ ఆది శంకరాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేష్, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్, కోశాధికారి ముమ్మడి రమేష్, నవీన్, వెంకటేశ్,సతీష్, నాగరాజు, రాము, శ్రీధర్, హరీష్, శ్రీను, అంజి, మన్మధ చారి తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలని ఏర్పాటు చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


హనుమకొండ, మే 02(ఉదయం జిల్లా ప్రతినిధి) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పాక్స్) ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ డెవలప్మెంట్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా రెవెన్యూ మండలాల ప్రాతిపదికగా రైతు పరపతి సేవల కోసం పిఏసిఎస్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఇదే సంఘాల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఆత్మకూరు మండలం పెంచికలపేట, పెద్దాపూర్, శాయంపేట మండలం శాయంపేట, ధర్మసాగర్ మండలం ధర్మసాగర్, కమలాపూర్ మండలం కమలాపూర్, కాజీపేట మండలం కాజీపేట దర్గా, హసన్పర్తి మండలం వంగపహాడ్ ఏరియాలలో రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్లు, జన ఔషధీ కేంద్రాలు, పెట్రోల్ బంకులు, రైతులకు ఉపయోగపడే విధంగా గిడ్డంగులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, నాబార్డ్ అధికారి చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ నజీర్ సుల్తాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# లిగంజాయి పట్టివేతలి



నల్లబెల్లి, మే 2(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలో ని బస్టాండ్ ఆవరణంలో మహిళ వద్ద గంజాయి పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై గోవర్ధన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం వేణు, విజయ్, రేవంత్ స్వర్ణ లతో నల్లబెల్లి బస్సు స్టాండ్ వద్ద పెట్రోలింగ్ చేస్తున్న సమయం లో ఒక మహిళ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగ ములుగు మండలం సోమ్లా తండా వాసి బానోతు తులసి బాయ్ భర్త పేరు బిచ్య అని తెలిసిందన్నారు. వ్యవసాయం చేయటం వల్ల వచ్చే ఆదాయం సరిపోక ఒరిస్స నుండి గంజాయి తీసుకొచ్చి అవసరం ఉన్న వారికీ ములుగు లో వరంగల్ లో అమ్మేదని ఇదే క్రమంలో సుమారు పదిహేను వేల రూపాయాల విలువ చేసే గంజాయి ని వరంగల్, మొగిలిచర్ల గ్రామంలలో అమ్మటానికి స్థానిక బస్సు స్టాండ్ లో బస్సు ఎక్కి వెళుతున్న క్రమంలో పోలీస్లు ఆ మహిళను పట్టుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాట్లు తెలిపారు.

# బిజినెస్



## దిగివస్తోన్న బంగారం ధర



నింగికంటిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తోన్నాయి. అమెరికా, చైనా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం సహా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ముగియనుందనే అంచనాలు పసిడి తగ్గుదలకు దోహదం చేస్తోన్నాయి. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2,160 తగ్గి రూ.95,880కి దిగివచ్చింది. గుడ్‌రిటర్న్ సమాచారం ప్రకారం.. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2,000 దిగివచ్చి రూ.87,900గా పలికింది. 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. ఇటీవల తులం బంగారం ధర రూ.1 లక్ష దాటిన విషయం తెలిసిందే. కిలో వెండిపై రూ.2,000 తగ్గి రూ.98,000గా నమోదయ్యింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర దిగివస్తోంది. ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద నమోదయ్యింది. ఆల్‌టైం గరిష్ట స్థాయి 3,500 డాలర్ల నుంచి నుంచి 7 శాతం మేర తగ్గి 3,232 వద్ద పలికింది. ప్రపంచ మార్కెట్‌లో గడిచిన ఏడాది కాలంలో బంగారం ధర దాదాపు 40 శాతం పెరిగింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు డాలర్ విలువ బలపడుతుండటం కూడా పసిడి ధర తగ్గడానికి కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున కొనుగోళ్లు తదితర అంశాలు బంగారం ధరలకు ఆజ్యం పోశాయి. నింగికంటిన బంగారం ధరల వల్ల ఈ ఏడాది జనవరి మార్చి త్రైమాసికంలో భారత్‌లో పసిడి డిమాండ్ 15 శాతం తగ్గిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) బుధవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ మూడు నెలల కాలంలో బంగారం అమ్మకాలు 118.1 టన్నులకు పడిపోయాయి. పెట్టుబడుల డిమాండ్ మాత్రం 7 శాతం పెరిగి 46.7 టన్నులుగా చోటు చేసుకుంది. ఇదే సమయంలో అభరణాల డిమాండ్ ఏకంగా 25 శాతం క్షీణించి 71.4 మెట్రిక్ టన్నులకు క్షీణించింది. 2009 తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

## భారత్‌లో హ్యుందాయ్ సరికొత్త రికార్డు..




భారత మార్కెట్‌లోకి ప్రవేశించిన తర్వాత కంపెనీ ఇప్పటివరకు 90 లక్షల వాహనాలను విక్రయించింది. ఈ విక్రయాల గణాంకాలు దేశంలో హ్యుందాయ్ కార్లు ఎంతగా ఇష్టపడబడుతున్నాయో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో ఒక పెద్ద మైలురాయిని సాధించింది. కంపెనీ ఇప్పటివరకు భారతీయ మార్కెట్‌లో 90 లక్షల వాహనాలను విక్రయించింది. ఏప్రిల్ 2025లో కంపెనీ మొత్తం 60,774 వాహనాలను విక్రయించింది, వీటిలో 44,374 భారతదేశంలో, 16,400 విదేశాలలో విక్రయించబడ్డాయి. కంపెనీ త్వరలో మహారాష్ట్రలోని తలేగాంవ్‌లో కొత్త ప్లాంట్‌ను ప్రారంభించనుంది. దీనితో ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరుగుతుంది. భారతదేశంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఒక పెద్ద సాఫల్యాన్ని సాధించింది. భారత మార్కెట్‌లోకి ప్రవేశించిన తర్వాత కంపెనీ ఇప్పటివరకు 90 లక్షల వాహనాలను విక్రయించింది. ఈ విక్రయాల గణాంకాలు దేశంలో హ్యుందాయ్ కార్లు ఎంతగా ఇష్టపడబడుతున్నాయో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. కంపెనీ నిరంతరం తన అద్భుతమైన కార్లతో కస్టమర్లను ఆకర్షించడంలో విజయవంతమవుతోంది. గత నెల (ఏప్రిల్ 2025) విక్రయాల నివేదిక ప్రకారం.. హ్యుందాయ్ మొత్తం 60,774 వాహనాలను విక్రయించింది. వీటిలో 44,374 యూనిట్లు దేశీయ మార్కెట్‌లో, 16,400 యూనిట్లు ఎగుమతి చేయబడ్డాయి. హ్యుందాయ్ భారతదేశంలో మే 6, 2025న 30 సంవత్సరాల సందర్భాన్ని జరుపుకోనుంది. ఈ కాలంలో కంపెనీ మారుతి సుజుకీ తర్వాత రెండవ అతిపెద్ద కార్ కంపెనీగా గుర్తింపు పొందింది. నిరంతరం మెరుగైన ఉత్పత్తులను అందించడం, కస్టమర్ల హృదయాల్లో నమ్మకాన్ని హ్యుందాయ్ సాధించింది. ఈ సందర్భంగా హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ.. మే 6, 2025న కంపెనీ భారతదేశంలో 30 సంవత్సరాలు పూర్తి చేసుకోనుందని తెలిపారు. భారతీయ మార్కెట్‌లో ఇప్పటివరకు 90 లక్షల వాహనాలను విక్రయించిన లక్ష్యాన్ని సాధించినందుకు తాము సంతోషిస్తున్నామని, ఇది నిజంగా ఒక పెద్ద విజయమని చెప్పారు. కంపెనీ త్వరలో మహారాష్ట్రలోని తలేగాంవ్‌లో కొత్త ప్లాంట్‌ను ప్రారంభించనుందని, దీనితో కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరుగుతుందని తెలిపారు. హ్యుందాయ్ భారతదేశం కోసం వివిధ రకాల కార్లను తయారు చేస్తుంది. కంపెనీ చిన్న కార్ల నుండి ప్రీమియం సెగ్మెంట్ కార్ల వరకు దృష్టి సారిస్తుంది. ప్రస్తుతం హ్యుందాయ్ వద్ద హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్‌లో గ్రాండ్ ఐ10 నియోస్, ఐ20, ఐ20 ఎన్ లైన్ వంటి కార్లు ఉన్నాయి. అంతేకాకుండా సెడాన్ కార్లలో ఆరా, వెర్నా కూడా అందుబాటులో ఉన్నాయి. కాంపాక్ట్ SUV సెగ్మెంట్‌లో ఎక్స్‌టర్, వెన్యూ, క్రెటా వంటి కార్లు ఉన్నాయి. అదే సమయంలో ఫ్యామిలీ క్లాస్ కోసం ఆల్కజార్ వంటి కారు కూడా అందుబాటులో ఉంది. భారతదేశంలో హ్యుందాయ్ క్రెటా SUV అత్యధికంగా విక్రయమవుతోంది. ఇటీవల ఐ10 బ్రాండ్ 30 లక్షల యూనిట్ల విక్రయ రికార్డును సృష్టించింది. త్వరలో భారతదేశంలో కొన్ని కొత్త మోడళ్లను పరిచయం చేసేందుకు కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.




## ఇక 15 సెకన్లలోనే యూపీఐ చెల్లింపులు

డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే యూపీఐ చెల్లింపుల ప్రక్రియ మరింత త్వరితం కానుంది. ప్రస్తుతం ఒక్కో యూపీఐ చెల్లింపు లావాదేవీ పూర్తయ్యేందుకు 30 సెకన్లు పడుతోంది. వచ్చే నెల 16 నుంచి ఇది 15 సెకన్లకు తగ్గనుంది. దీనికి సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) గురువారం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందుకనుగుణంగా తమ వ్యవస్థలను సిద్ధం (అప్‌డేట్) చేసుకోవాలని బ్యాంకులు, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఎన్‌పీసీఐ ఆదేశించింది. మరోవైపు చెల్లింపులు, బదిలీలు, బ్యాలెన్స్ చెక్, పిన్ మార్పు వంటి ఏపీఐ రెస్పాన్స్ టైమ్‌ను బ్యాంకులు, పేమెంట్ యాప్స్ ఇక నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి. లేకపోతే చర్యలు తప్పవని ఎన్‌పీసీఐ హెచ్చరించింది. ఏటీఎం చార్జీల పెంపుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆదేశాలు గురువారం నుంచి అమలులోకి వచ్చాయి. దీని ప్రకారం ఒక నెలలో ఉచితంగా విత్‌డ్రా చేసుకునేందుకు ఇచ్చిన పరిమితి దాటితే చేసే ఒక్కో లావాదేవీపై బ్యాంకులు రూ.23 చార్జీ చేయనున్నాయి. గతంలో ఈ చార్జీ రూ.21 ఉండేది. ఒక్కో లావాదేవీపై రూ.2 పెంచుకునేందుకు బ్యాంకులను అనుమతిస్తూ మార్చి 28న ఆర్‌బీఐ సర్క్యులర్ జారీ చేసింది. కస్టమర్ల ఖాతా ఉన్న బ్యాంక్ ఏటీఎంలలో ఉచిత లావాదేవీల (ఆర్థిక, ఆర్థికేతర) పరిమితి మెట్రో నగరాల్లో అయితే నెలకి మూడు కాగా నాన్ మెట్రో నగరాల్లో అయితే ఐదుగా ఉంది.

## పాక్ గగనతలం మూసివేస్తే ఎయిర్ ఇండియాకు ఎంత నష్టమో తెలుసా?

ఎయిర్ ఇండియా ఎటువంటి ప్రకటన ఇవ్వలేదు. వ్యాఖ్య కోసం చేసిన అభ్యర్థనకు భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించలేదు. భారతదేశం– పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ప్రభావం ఇప్పుడు భారత కంపెనీలపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఇండిగో ఎయిర్‌లైన్స్ షేర్లు పతనం గురించి చర్చ జరిగింది. ఇప్పుడు రతన్ టాటాకు ఇష్టమైన కంపెనీలలో ఒకటైన ఎయిర్ ఇండియా గురించి కూడా చర్చ జరుగుతోంది. భారత విమానయాన సంస్థలకు పాకిస్తాన్ గగనతలం ఒక సంవత్సరం పాటు మూసివేస్తే ఎయిర్ ఇండియాకు ఏటా రూ. 50,000 కోట్ల నష్టం వాటిల్లుతుంది. ఈ వాదన రాయిటర్స్ నివేదికలో చేయబడింది. ఎయిర్ ఇండియా భారత ప్రభుత్వానికి ఒక లేఖ రాసి ఈ నష్టాన్ని ప్రస్తావించిందని రాయిటర్స్ పేర్కొంది. ఈ లేఖను తాను చూశానని, చదివానని రాయిటర్స్ పేర్కొంది. పాకిస్తాన్ గగనతలంపై నిషేధం ఒక సంవత్సరం పాటు కొనసాగితే ఎయిర్ ఇండియా దాదాపు $600 మిలియన్ల (50,400 కోట్లు)పైగా అదనపు ఖర్చులను ఎదుర్కోవాల్సి ఉంటుందని రాయిటర్స్ నివేదిక ద్వారా తెలుస్తోంది. ఈ నష్టాన్ని భర్తీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. గత వారం కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడికి ప్రతీకారంగా సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేసిన తరువాత పాకిస్తాన్ తన వైమానిక ప్రాంతాన్ని ఆ దేశ విమానయాన సంస్థలకు మూసివేసింది.

ఆ తరువాత భారతీయ విమానయాన సంస్థలు అధిక ఇంధన ఖర్చులు,




సుదీర్ఘ ప్రయాణాలను ఎదుర్కోవలసి ఉంటుంది. దీని కారణంగా కంపెనీలు నిర్వహణ ఖర్చులను ఎదుర్కోవలసి రావచ్చు. ఏప్రిల్ 27న ఎయిర్ ఇండియా ఆర్థిక నష్టం గురించి భారత ప్రభుత్వానికి తెలియజేసింది. ఈ నిషేధం కారణంగా విమానయాన సంస్థకు ఏడాదికి రూ. 50 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు పంపిన లేఖలో ఎయిర్‌లైన్ పేర్కొంది. ప్రభావిత అంతర్జాతీయ విమానాలకు సబ్సిడీ మంచి ఎంపిక కావచ్చని లేఖలో పేర్కొన్నారు. పరిస్థితి మెరుగుపడితే సబ్సిడీని తొలగించవచ్చు. "విమానాశ్రయాల మూసివేతలు, అదనపు ఇంధన వినియోగం, అదనపు సిబ్బంది కారణంగా ఎయిర్ ఇండియా ఎక్కువగా ప్రభావితమవుతుంది. ET నివేదిక ప్రకారం.. ఎయిర్ ఇండియా ఎటువంటి ప్రకటన ఇవ్వలేదు. వ్యాఖ్య కోసం చేసిన అభ్యర్థనకు భారత పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించలేదు. భారత విమానయాన సంస్థలపై గగనతల నిషేధం ప్రభావాన్ని అంచనా వేయమని ప్రభుత్వం తన అధికారులను కోరిన తర్వాత ఎయిర్ ఇండియా లేఖ పంపినట్లు ఈ విషయంపై ప్రత్యక్ష అవగాహన ఉన్న ఒక మూలం తెలిపింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ విమానయాన సంస్థ ప్రభుత్వ యాజమాన్యంలో కొంతకాలం కొనసాగిన తర్వాత ఎక్కువ బిలియన్ డాలర్ల లాభాలను ఆర్జిస్తోంది. బోయింగ్, ఎయిర్‌బస్‌ల నుండి జెట్ డెలివరీలలో జాప్యం కారణంగా అభివృద్ధి ఇప్పటికే దెబ్బతింది.

## కాగ్నిజెంట్‌లో 25,000 మంది ఫ్రెషర్ల హైరింగ్




ఈ ఏడాది ప్రాంగణ నియామకాల ద్వారా 20,000 మంది ఫ్రెషర్లను చేర్చుకోనున్నట్లు అమెరికాలోని న్యూజెర్సీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో ఫ్రెషర్లకు ఉద్యోగాలివ్వనున్నట్లు కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ ఎస్ వెల్లడించారు. బలమైన మానవ వనరుల వ్యవస్థ నిర్మాణంతో పాటు గడిచిన రెండేళ్లలో పెరిగిన మేనేజ్డ్ సర్వీసెస్ ప్రాజెక్టులు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ప్రాజెక్ట్ డెవల్‌పమెంట్‌కు మద్దతుగా ఫ్రెషర్ల నియామకాలను పెంచాలనుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కంపెనీ ఫ్రెషర్ల నియామకాలతో పాటు ఏఐ ద్వారా ఉత్పాదకత పెంపు, మానవ వనరులను మరింత మెరుగ్గా వినియోగించుకోవడంపై దృష్టి సారించిందన్నారు. ఈ మార్చి 31 నాటికి కాగ్నిజెంట్‌లో మొత్తం 3,36,300 మంది ఉద్యోగులున్నారు. అందులో 85 శాతానికి పైగా కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో పనిచేస్తున్నారు. త్రైమాసిక ఆదాయం 510 కోట్ల డాలర్లు: మార్చితో ముగిసిన త్రైమాసికంలో కాగ్నిజెంట్ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 7.45 శాతం పెరిగి 510 కోట్ల డాలర్లకు చేరింది. ఈ ఏడాది మొత్తానికి ఆదాయ వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 2.6–5.1 శాతం నుంచి 3.9–6.4 శాతానికి పెంచింది. 2025లో మొత్తం 2050–2,100 కోట్ల డాలర్ల రాబడి నమోదు కావచ్చని సంస్థ అంచనా వేసింది.

# జాతీయం – అంతర్జాతీయం

## ప్రాథమిక నివేదికను సమర్పించిన ఎన్ఐఎ

న్యూఢిల్లీ: జమ్ము కాశ్మీర్‌లో ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) శుక్రవారం ప్రాథమిక నివేదికను సమర్పించింది. పాకిస్తాన్ నివేదిక సంస్థ, ఇంటర్- సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ), ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా (ఎల్ఇటి)ల మధ్య సంబంధం ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సీనియర్ ఐఎస్ఐ ఆపరేటివ్‌లు జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ దాడి ప్రణాళికను పాకిస్తాన్‌లోని ఎల్ఇటి సంస్థలో అభివృద్ధి చేసినట్లు నివేదిక పేర్కొంది. దాడికి కీలకంగా ఉన్న ఇద్దరు ఉగ్రవాదులు హష్మీముసా అలియాస్ సులేమాన్, అలీభారు అలియాస్ తల్హాభారులు పాకిస్థానీయులను ఎన్ఐఎ నిర్ధారించిన సంగతి తెలిసిందే. ఆ ఇద్దరు వ్యక్తులు పాకిస్తాన్‌లోని వ్యక్తులతో సంబంధం కలిగి ఉన్నారని, సమయం, వ్యూహరచన అమలుపై నిర్దిష్టమైన సూచనలు అందుకున్నారని తేలినట్లు ఎన్ఐఎ పేర్కొంది. దాడికి వారం రోజుల ముందు ఉగ్రవాదులు భారత్‌లోకి ప్రవేశించారని, వారికి స్థానిక వ్యక్తుల గ్రూపు (ఓవర్‌గ్రౌండ్ వర్కర్స్ నెట్‌వర్క్) ఆశ్రయం కల్పించడంతో పాటు నిఘా, నావిగేషన్, వ్యూహానికి మద్దతు ఇచ్చిందని పేర్కొన్నారు. ఎన్ఐఎ విస్తృతంగా ఫోరెన్సిక్, ఎలక్ట్రానిక్ డేటాను సేకరించింది. దాడి ప్రాంతం నుండి స్వాధీనం చేసుకున్న 40కి పైగా తూటాలను విశ్లేషణ కోసం పంపింది. ఆ ప్రాంతంలో 3డి మ్యాపింగ్‌ను నిర్వహించారు. లోయ చుట్టూ ఉన్న మొబైల్ టవర్ల నుండి సమాచారాన్ని సేకరించారు. దాడికి ముందు.. ఈ ప్రాంతంలో ఉపగ్రహ ఫోన్ కార్యకలాపాలు పెరిగాయి. బైరసర్, చుట్టుపక్కల సుమారు మూడు ఉపగ్రహ ఫోన్‌లు పనిచేస్తున్నాయని, రెండింటి నుండి సంకేతాలను గుర్తించి విశ్లేషించినట్లు ఎన్ఐఎ తెలిపింది. ఎన్ఐఎ, భద్రతా సంస్థలు 2,800 మందికి పైగా వ్యక్తులను విచారించాయి. మే 2 నాటికి 150 మందిని అదుపులోకి తీసుకున్నామని, విచారణ కోసం కస్టడీలో ఉంచినట్లు తెలిపింది. వీరిలో అనుమానిత ఒజిడబ్ల్యులు మరియు జమాతే ఇస్లామి వంటి నిషేధిత గ్రూపులు మరియు హురియత్ కాన్ఫరెన్స్ లోని వివిధ వర్గాలతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఉన్నారని తెలిపింది.

## సృజనాత్మకతకు పెద్ద పీట!




ముంబయి : 'సృజనాత్మక బాధ్యత'కు పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మానవతావాద వ్యతిరేక ఆలోచనల నుండి యువతరాన్ని కాపాడుకోవాల్సిన అవసరం చాలా వుందని ఆయన పేర్కొన్నారు. ఈనాడు ప్రజల జీవితాల్లో సాంకేతిక పరిజ్ఞానం చాలా కీలక పాత్ర పోషిస్తోందని, అందువల్ల మానవుల్లో సున్నితత్వాన్ని కాపాడుకోవడానికి అదనపు కృషి అవసరమని ప్రధాని అభిప్రాయపడ్డారు. "స్టోరీ టెల్లింగ్ (కథలు చెప్పడం)కు కొత్త మార్గాల కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తున్న వేళ ప్రపంచం కోసం భారత్‌లో సృష్టించేందుకు ఇదే సరైన సమయం'' అని ప్రధాని వ్యాఖ్యానించారు. ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో వేవ్స్ (వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్) 2025ను ప్రధాని గురువారం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా సృష్టికర్తలు, కథకులు (స్టోరీ టెల్లర్స్), ఆవిష్కర్తలు, విధాన రూపకర్తలను ఏకం చేసే పరివర్తనా వేదికగా వేవ్స్ సదస్సును ఆయన అభివర్ణించారు. దాదాపు 30 దేశాల నుండి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధులు హాజరైన ఆడిటోరియంలో ప్రధాని మాట్లాడుతూ ప్రతిభ, సృజనాత్మకతకు సంబంధించి ఒక అంతర్జాతీయ వ్యవస్థకు వేవ్స్ వేదికగా పునాది వేయాలని అన్నారు. మన భారతీయ కథల్లో శాస్త్రీయ పరిజ్ఞానం, కల్పనలు, ధైర్యసాహసాలు అన్నీ వుంటాయని, వైవిధ్యభరితమైన వాటిని ప్రపంచ ప్రజల ముందుంచడమే వేవ్స్ అతిపెద్ద బాధ్యత అని ప్రధాని పేర్కొన్నారు. భారత స్ఫూర్తిని ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్లడంలో భారతీయ సినిమా విజయం సాధించిందని చెప్పారు. రష్యాలో రాజ్‌కపూర్ వారసత్వం నుండి, కేన్స్‌లో సత్యజిత్ రే ప్రతిభ, ఆస్కార్స్‌లో ట్రిపుల్ ఆర్ ఘన విజయం ఇంతకంటే ఎక్కువ విషయాలే చెబుతాయని వ్యాఖ్యానించారు.



## ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి

వాషింగ్టన్ : పెహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్తాన్ బాధ్యత వహించాలి అని అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రక్రియకు భారత్‌కు పాకిస్తాన్ పూర్తిగా సహకరించాలని ఆయన సూచించారు. తాజాగా ఆయన ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. జెడివాన్స్ భారత్ పర్యటనలో ఉన్న సమయంలోనే పెహల్గామ్‌లో ఉగ్రదాడి జరిగి 26 మంది మృతి చెందారు. ఈ విషయంపైనే ఫాక్స్ ఇంటర్వ్యూలో మీడియా ప్రతినిధి 'భారత్, పాక్‌ల గురించి మీరు ఆందోళన చెందుతున్నారా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నపై ఆయన స్పందించారు. 'ముఖ్యంగా రెండు అణ్వాయుధ శక్తుల మధ్య ఇలాంటి సంఘటన జరగడం ఆందోళన కలిగించే విషయం. మేము మా స్నేహితులు భారత్, పాకిస్తాన్‌లతో సన్నిహిత సంబంధాలనే కలిగి ఉన్నాము. ఈ ఉగ్రదాడి ప్రాంతీయ సంఘర్షణకు దారితీయని విధంగా భారత్ ప్రతిస్పందిస్తుందని మేము ఆశిస్తున్నాము. పాకిస్తాన్ వారు ఈ ఉగ్రదాడికి బాధ్యత వహిచేంత వరకు భారత్ భూభాగంలో జరుగుతున్న ఉగ్రదాల వేటాడే ప్రక్రియకు భారత్‌కు సహకరించాలి' అని ఆయన అన్నారు.

## ఢిల్లీలో భారీ వర్షాలు

నలుగురు మృతి



న్యూఢిల్లీ: ఢిల్లీలో శుక్రవారం కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలి నలుగురు మరణించారు. మృతులలో ముగ్గురు పిల్లలు, ఒక మహిళ ఉన్నారు. బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాలలో నీరు నిలిచిపోవడం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం, ఈదురుగాలులు వలన ఢిల్లీ విమానాశ్రయంలో మూడు విమానాలను దారి మళ్లించారు. 100కి పైగా విమానాలు ఆలస్యం అయ్యాయి. అనేక ప్రాంతాలలో చెట్లు కూలిపోయినట్లు, నీటితో నిండిన రోడ్లలో ప్రజలు చిక్కుకున్నట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఐఎండీ డేటా ప్రకారం, గత మూడు గంటల్లో, నగరంలోని ప్రాథమిక అబ్జర్వేటరీ అయిన సఫ్దర్‌జంగ్ వాతావరణ కేంద్రం 77 మి.మీ వర్షపాతం నమోదు చేసింది. లోధి రోడ్డులో 78 మి.మీ, పాలం 30 మి.మీ, నజాఫ్‌గఢ్ 19.5 మి.మీ, పితంపుర 32 మి.మీ వర్షపాతం నమోదైంది. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఢిల్లీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని మరియు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది.

## అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు అరెస్ట్

అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసినట్టు అధికారులు పేర్కొన్నారు. విద్యార్థి వీసాపై అమెరికాకు వచ్చిన ఇద్దరు భారతీయ యువకులు వృద్ధులను లక్షంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడుతుండడంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. నిందితులను భారత్‌కు చెందిన 24 ఏళ్ల మహమ్మదిల్హామ్ వహోరా, హజియాలి వహోరాలుగా గుర్తించినట్టు పేర్కొన్నారు. వారు చికాగో లోని ఈస్ట్‌వెస్ట్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నట్టు తెలిపారు. తనకు స్కామర్ల నుంచి ఫోన్ వచ్చిందని ఓ వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడని అధికారులు పేర్కొన్నారు. స్కామర్లు తమను ప్రభుత్వ ఏజెంట్లుగా చెప్పుకొని ఓ కేసు విషయంలో డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డారని అతడు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో క్రిప్టోకరెన్సీ ఎటిఎం ద్వారా బంగారం కొనుగోలు చేసి వారికి ఇచ్చారని తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్న అధికారులు నిందితులను అదుపు లోకి తీసుకున్నారు. గతం లోనూ వీరు ఇదే విధంగా పలువురు వృద్ధులను మోసం చేసినట్టు గుర్తించామన్నారు.

## ఉత్తర కొరియా, రష్యాల మధ్య మొదటి రోడ్డు వంతెన నిర్మాణం ప్రారంభం



మాస్కో : ఉత్తర కొరియా, రష్యాల మధ్య మొదటి రోడ్ లింక్ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు ఇరు దేశాలు గురువారం ప్రకటించాయి. సరిహద్దు నదిపై వంతెనను నిర్మించడం పధాన అభివృద్ధి పరిణామమని, దీనివల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత విస్తరిస్తాయని రెండు దేశాలు పేర్కొన్నాయి. వీడియో లింక్ ద్వారా ఇరు దేశాల ప్రధానులు పాక్ థె సాంగ్, మిఖాయిల్ మిషుస్తిన్‌లు ఈ కార్యక్రమంలో పాల్గన్నారని మీడియా వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక సంబంధాలలో ఈ వంతెన నిర్మాణమనేది ఒక చారిత్రక కట్టడంగా గుర్తుండిపోతుందని పాక్ థేసాంగ్ వ్యాఖ్యానించగా, రష్యా -ఉత్తర కొరియా సంబంధాలకు ఇది ఒక మైలురాయి వంటిదని మిఖాయిల్ వ్యాఖ్యానించారు. గురువారం ఇరు దేశాలు వాటి సరిహద్దు నగరాల్లో ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించాయి. కిలోమీటరు పొడవు వుండే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని ఏడాదిన్నరలోగా పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ఇరు దేశాలు తెలిపాయి. ఈ బ్రిడ్జి, ఇరు దేశాల ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడంతో పాటు పర్యాటకాన్ని కూడా వ్యాప్తి చేస్తుందని తెలిపాయి.

ఇప్పటికే ఇరు దేశాలను కలుపుతూ ఒక రైల్వే బ్రిడ్జి వుండగా, వైమానిక సేవలు కూడా కొనసాగుతున్నాయి. రష్యా మరియు చైనాల మధ్య ఉత్తరకొరియా సరిహద్దుల వెంబడి ప్రవహించే తుమెన్ నదిపై ఆటోమొబైల్స్ కోసం వంతెనను నిర్మించడానికి ఇరు దేశాలు గతేడాది జూన్‌లో అంగీకరించాయి.

## ఇజ్రాయెల్ అడవుల్లో భీకర కార్చిచ్చు

ఇజ్రాయెల్‌లోని జెరూసలెం శివారు లోని అడవుల్లో భీకర కార్చిచ్చు చెలరేగింది. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలులు వల్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. మంటలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని, జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు.

టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డుని మూసివేశారు. బాధితుల సహాయం కోసం సైన్యం కూడా రంగం లోకి దిగింది. ఇప్పటివరకు 23 మందికి చికిత్స జరిగిందని, 13 మంది కాలిన గాయాలతో చికిత్స తీసుకుంటున్నారని అధికారులు తెలిపారు.

## రామ్ దేవ్ బాబాకు ఢిల్లీ కోర్టు మందలింపు



న్యూఢిల్లీ: హమ్ దార్ద్ అఫ్జా పానీయంపై వివాదాస్పద వ్యాఖ్యలను చేస్తూ కొత్త వీడియో విడుదల చేసినందుకు యోగా గురువు బాబా రామ్ దేవ్ ను ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా మందలించింది.

గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, అలాంటి ప్రకటనలను చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో కోర్టు ధిక్కారణకు పాల్పడినట్లు ప్రకటించేందుకు కోర్టు సిద్ధమైంది. కోర్టు ఆదేశాలకు తలవొగ్గిన బాబా రామ్ దేవ్ 24 గంటల్లో సోషల్ మీడియాతో సహా అన్ని వేదికల్లోనూ, వివాదాస్పద ప్రకటనను తొలగించేందుకు అంగీకరించాడు. వెంటనే తొలగించే పని చేపట్టారని ఆయన తరుపు న్యాయవాది కోర్టుకు విన్నవించాడు. భవిష్యత్ లోనూ ఇలాంటి ప్రకటనలు చేయబోరని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ కేసు విచారణ సందర్భంగా రామ్ దేవ్ బాబా ఎవరి నియంత్రణలోనూ లేడని, తన సొంత ప్రపంచంలో విహరిస్తున్నాడని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. హమ్ దార్ద్ రూహ్ అఫ్జా పై షర్బత్ జిహాద్ అంటూ బాబా రామ్ దేవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూపతంజలి గులాబ్ షర్బత్ ను ప్రచారం కోసం చేసిన ఈ అభ్యంతర ప్రకటనలపై రామ్ దేవ్, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పై హమ్ దార్ద్ నేషనల్ ఫౌండేషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఏప్రిల్ 22న ఢిల్లీ హైకోర్టు రామ్ దేవ్ వ్యాఖ్యలను ఖండిస్తూ, ఇలాంటి ప్రకటనలు సమర్థించలేనివని పేర్కొన్నది. దీని తర్వాత సంబంధిత వీడియోలు, ప్రకటనలను తొలగిస్తానని రామ్ దేవ్ కోర్టుకు హామీ ఇచ్చారు. భవిష్యత్ లోనూ అలాంటి ప్రకటనలను చేయబోరని నిర్ధారిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది.

## అమెరికాలో భార్య, కుమారుడిని చంపి ఆత్మహత్య చేసుకున్న భారతీయుడు

న్యూయార్క్: అమెరికాలో భారత్‌కు చెందిన ఓ టెక్ తన భార్య, ఒక కుమారుడిని చంపి తాను ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..కర్నాటకలోని మాండ్యా జిల్లాకు చెందిన హర్షవర్ధన్(57), శ్వేత పన్యం(44) తన ఇద్దరు కుమారులతో కలిసి వాషింగ్టన్ ప్రాంతం న్యూక్యాజిల్‌లో ఉంటున్నాడు. హర్షవర్ధన్ తన భార్య శ్వేత, ఒక కుమారుడిని తుపాకీతో కాల్చి చంపి అనంతరం తాను కాల్చుకున్నాడు. మరో కుమారుడు ఇంట్లో లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఏప్రిల్ 24న ఈ ఘటన చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని స్థానిక పోలీసులు వెల్లడించారు. 2017లో భార్య శ్వేతతో కలిసి భారత్‌కు తిరగొచ్చాడు. మైసూర్ లో హోలోవరల్డ్ అనే రోబోటిక్ కంపెనీని ప్రారంభించారు. ఈ కంపెనీకి సహ వ్యవస్థాపకురాలి శ్వేత ఉంటున్నారు. కంపెనీకి మంచి పేరు రావడంతో సరిహద్దులో భద్రత కోసం రోబోలను తయారు చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీని హర్షవర్ధన్ కలిశారు. కరోనా సమయంలో నష్టాలు రావడంతో కంపెనీని మూసేసి మళ్లీ అమెరికాకు వెళ్లిపోయారు. గతంలో హర్షవర్ధన్ మైక్రోసాఫ్ట్‌లో పని చేసినట్టు సమాచారం. రోబోటిక్ నిపుణుడిగా హర్షవర్ధన్‌కు మంచి పేరు ఉంది.

## ఇక్కడున్నది మోడీ సర్కార్.. వేటాడి తీరుతాం

న్యూఢిల్లీ : జమ్మూకశ్మీర్ లోని పహల్గంలో 26 మంది టూరిస్ట్ లను హతమార్చిన టెర్రరిస్ట్ లు ఎక్కడ దాగినా, వెదికి వేటాడతామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఉగ్రవాద దాడి పై మొదటి సారి బహిరంగంగా ప్రసంగిస్తూ ఈ హెచ్చరిక చేశారు. టెర్రరిస్ట్ లకు ఇప్పటివరకూ తగిన శాస్తి జరగలేదని అన్నారు. పహల్గాం దాడిలో పాల్గొన్న టెర్రరిస్ట్ లనే కాదు, ఈ దాడికి కుట్రపన్నినివారినీ, మద్దతు ఇచ్చిన వారినీ ఒకొక్కరినీ కచ్చితంగా వెదికి వేటాడి తీరతాం ఎవరినీ వదిలిపెట్టం అని అమిత్ షా తీవ్ర ఆగ్రహంతో అన్నారు. 26 మందిని చంపడం ద్వారా మీరు గెలిచామని అనుకోకండి, ప్రతి ఒక్కరూ అంతకంటే తీవ్ర శిక్షకు గురికాక తప్పదు అని హెూంమంత్రి అన్నారు. అసోం బోడో కమ్యునిటీ నాయకుడు ఉపేంద్రనాథ్ బ్రహ్మ విగ్రహ ఆవిష్కరణ సభలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీలో ఓ రహదారికి బ్రహ్మ పేరు పెట్టారు.

ఇది నరేంద్రమోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టం. ఈ దేశంలో టెర్రరిజాన్నిపూర్తిగా నిర్మూలించాలన్నదే మా సంకల్పం.. దానిని సాధించి తీరతాం అని అమిత్ షా తీవ్ర స్వరంతో అన్నారు. సమావేశం ప్రారంభానికి ముందు. హెూం మంత్రి అమిత్ షా తోపాటు, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికే సక్సేనా, ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఇతర అధికారులు ఏప్రిల్ 22న టెర్రరిస్ట్ దాడిలో మరణించిన వారి ఆత్మశాంతికోసం ఒక నిముషం పాటు మౌనం పాటించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రమోద్ బోరో కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంతం నెగ్గించుకున్న ట్రంప్



వాషింగ్టన్ : ఉక్రెయిన్‌పై అనేక వారాల నుంచి అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి చేస్తున్న ఖనిజాల వెలికితీత ఒప్పందంపై ఇరు దేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ఇరు దేశాలు బుధవారం అధికారికంగా ప్రకటించాయి. ఈ ఒప్పందంతో ఉక్రెయిన్‌లో విలువైన ఖనిజాలు, లోహాలను అమెరికా వెలికితీసుకుంటుంది. అదే సమయంలో రష్యాతో సంక్షోభం సమయంలో ఉక్రెయిన్‌కు అమెరికా కొంత మేరకు సహాయం చేస్తుంది. ఈ ఒప్పందాన్ని ఇప్పటి వరకూ యునైటెడ్ స్టేట్స్- ఉక్రెయిన్ రీఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ అని ఇరు దేశాలు పిలిచాయి. తాజాగా దీనికి ఆర్థిక ఒప్పందంగా ప్రకటించాయి. ఈ ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఉక్రెయిన్ ఆర్థిక మంత్రి యులియా స్వైరిడెంకో వాషింగ్టన్‌కు చేరుకున్నారు. బుధవారం రాత్రి వరకూ కూడా ఈ ఒప్పందంపై చర్చలు జరిగాయి. తరువాత ఈ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధికారులు ప్రకటించారు. ఉక్రెయిన్,రష్యా మధ్య దాదాపు మూడేళ్లగా సంక్షోభం నడుస్తోంది. ఉక్రెయిన్‌కు సహాయం చేయడంపై ట్రంప్ అసంతృప్తితో ఉన్నారు. ఉక్రెయిన్‌పై పెట్టిన పెట్టుబడి తిరిగిరావాలని ట్రంప్ కోరుకుంటున్నారు. ఈ ఒప్పందంతో అమెరికా ఉక్రెయిన్‌కు చేసిన సాయం కంటే తిరిగి ఎక్కువ పొందుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# చక్కని ఆరోగ్యం

## తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలంటే ఇవి తినాల్సిందే



వేరుశనగలో ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మెదడు, గుండె ఆరోగ్యం, బరువు నియంత్రణ, డయాబెటిస్ వంటి సమస్యల్ని నియంత్రించడంలో సహాయపడతాయి. రోజూ కొంత ఉడికించిన వేరుశనగ తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి అందుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందాలంటే వేరుశనగ ఉత్తమం. వేరుశనగ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా మెదడు ఆరోగ్యానికి ఇది చాలా ఉపయోగకరం. వేరుశనగలో విటమిన్ E ఉంటుంది. ఇది మెదడును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. వయస్సు పెరిగే కొద్దీ మెదడు పనితీరు తక్కువవుతుంది. అలాంటి సమయంలో వేరుశనగ తినడం వల్ల మెదడులో సమస్యలు తక్కువగా ఉంటాయి. అలసట, మతిమరుపు వంటి సమస్యల్ని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఉడికించిన వేరుశనగను సాయంత్రం సమయంలో స్నాక్స్‌గా తినడం మంచిది. ఇవి ఆకలిని తీర్చడంతో పాటు శరీరానికి తేలికగా ఉంటుంది. చిన్నపిల్లలు, పెద్దవారు అందరూ ఈ వేరుశనగను సులభంగా తినవచ్చు. ఇది తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం ఇచ్చే ఆహారంగా చెప్పవచ్చు. ఉడికించిన వేరుశనగలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇ ందులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. ప్రోటీన్ శరీర నిర్మాణానికి అవసరం. ఇది కండరాలను బలోపేతం చేస్తుంది. ఫైబర్ జీర్ణక్రియ బాగుండేందుకు అవసరం. ఇది జీర్ణ సమస్యలు తగ్గిస్తుంది. విటమిన్లు శరీర వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఖనిజాలు ఎముకలకు బలం ఇస్తాయి, శక్తిని అందిస్తాయి. వేరుశనగలో మోనో అన్ శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. అధిక కొవ్వులు గుండెకు హానికరం. కానీ వేరుశనగలో ఉండే మంచి కొవ్వులు గుండె నాడులు సరిగ్గా పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి రక్తనాళాల్లో రోధం లేకుండా ఉంచుతాయి.

గుండె పోటు ముప్పును తగ్గిస్తాయి. వేరుశనగ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయి తగ్గుతుంది. ఇది గుండె సంబంధిత సమస్యల ముప్పును తగ్గించడంలో సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల్లో పొరలు ఏర్పడి రక్త ప్రసరణకు ఆటంకం కలుగుతుంది. కానీ వేరుశనగ తినడం వల్ల ఇది తగ్గుతుంది. బరువు నియంత్రణలో వేరుశనగ కీలకంగా సహాయపడుతుంది. ఎక్కువగా తినకుండానే ఆకలిని నియంత్రించాలి అంటే ఇది మంచి ఎంపిక.

## మైదా వంటకాలు తెగ తింటున్నారా..?



రిఫైన్డ్ గోధుమ పిండినే మైదా అని పిలుస్తారు. బయట మనం తినే చాలా రకాల ఆహారాల్లో మైదా పిండినే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. గోధుమ పిండిలోని ఫైబర్‌ను పూర్తిగా తొలగించి రీఫైన్ చేసి ఈ మైదా పిండిని తయారు చేస్తారు. అందువల్ల మైదా పిండిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. అంతే తప్ప మన ఆరోగ్యానికి ఎలాంటి మేలు లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మైదా తినడం వల్ల లాభం కంటే.. నష్టాలే ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెల్లటి విషంగా మైదాను చెబుతుంటారు నిపుణులు. రీఫైన్డ్ చేసిన గోధుమ పిండిలో పోషకాలు ఉండవు. ముఖ్యంగా ఫైబర్ అసలే ఉండదు. బి విటమిన్లు అయిన థయామిన్, నియాసిన్, ఫోలేట్, ఐరన్, మెగ్నిషియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్లు కూడా కోల్పోవాల్సి వస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఇందులో గ్లైసీమిక్ ఇండెక్స్ అధికంగా ఉంటుందని చెబుతున్నారు. ఫలితంగా మైదా వంటకాలతో రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మైదాను తరచూ తింటూ ఉండటం వల్ల దీర్ఘకాలంలో షుగర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే షుగర్ ఉన్నవారు మైదాను తింటే షుగర్ మరింత పెరిగి ప్రాణాపాయం సంభవించే పరిస్థితులు ఏర్పడుతాయి. కనుక మైదా మనకు పూర్తిగా హానికరం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. పిండి పదార్థాలను అధికంగా తీసుకుంటే శరీరంలో ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. దీంతో శరీరం ఉత్పత్తి చేసే ఇన్సులిన్‌ను కణాలు సరిగ్గా గ్రహించలేవు. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది డయాబెటిస్‌కు దారి తీస్తుంది. ముఖ్యంగా బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది.అలాగే మైదాను తింటే ఆకలి అంత త్వరగా తీరదు. దీంతో ఆహారం మరింతగా తింటారు. దీని వల్ల శరీరం శక్తిని కోల్పోయినట్లు అవుతుంది. నీరసంగా మారుతారు. అలసటగా అనిపిస్తుంది. అలాగే మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. కనుక మైదాకు వీలైనంత దూరంగా ఉంటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.మైదాతో తయారు చేసిన ఆహారాలను తినకుండా మనస్సును డైవర్ట్ చేసుకునే ప్రయత్నం చేయాలి.

ఆయా ఆహారాలకు బదులుగా పండ్లు, నట్స్, విత్తనాలను తినాలి. ఇవి ఆకలిని తగ్గించడమే కాదు, పోషకాలను కూడా అందిస్తాయి. శరీర బరువు తగ్గేందుకు, షుగర్ లెవల్స్ అదుపులో ఉండేందుకు సహాయం చేస్తాయి. రోగాలను తగ్గించడంలో దోహద పడతాయి.

## మధుమేహానికి ఏకైక నివారణ..!



డ్రాగన్ ఫ్రూట్.. ఇది విభిన్నమైన పండు. మనకు మార్కెట్లో లభించే అన్ని రకాల పండ్లలు వేటికవే ప్రత్యేక లక్షణాలతో పాటు ప్రయోజనాలను కలిగి వున్నాయి. డ్రాగన్ ఫ్రూట్ ఆరోగ్య ప్రయోజనాలు మాత్రం పుష్కలమని చెబుతున్నారు పోషకాహార నిపుణులు. డ్రాగన్ ఫ్రూట్ లో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, ఖనిజాలు సమృద్ధిగా నిండి ఉంటాయి. రోజుకో పండు తినటం వల్ల రోజంతా శక్తివంతంగా, ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. డ్రాగన్ ఫ్రూట్ లో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. శరీరానికి అవసరమైన పోషకాలు, ఖనిజాలు సమృద్ధిగా నిండి ఉంటాయి. మెగ్నీషియం పుష్కలంగా ఉన్న డ్రాగన్ ఫ్రూట్ గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు- డైటరీ ఫైబర్ అధికంగా వున్న డ్రాగన్ ఫ్రూట్ మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉన్న డ్రాగన్ ఫ్రూట్ రక్తహీనతను తగ్గిస్తుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్న డ్రాగన్ ఫ్రూట్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని భాస్వరం, మెగ్నీషియం దృఢమైన ఎముకలు, దంతాల నిర్మాణానికి సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా వుంటుంది. కనుక ఇది బరువు తగ్గడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉచిత ఆర్గానిక్ ఫైబర్ లభిస్తుంది. ఇది బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, వాపును తగ్గిస్తుంది. ఇది ప్రాణాంతక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. డ్రాగన్ ఫ్రూట్ తినడం ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. డ్రాగన్ ఫ్రూట్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో వయస్సు మీద పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. అలాగే డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని సంరక్షిస్తాయి. పర్యావరణ కాలుష్యం వల్ల చర్మానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఇకపోతే, డ్రాగన్ ఫ్రూట్ డయాబెటిస్ రోగులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌కు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల, రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల డయాబెటిస్ రోగులకు మంచి ఎంపిక. డ్రాగన్ ఫ్రూట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలను నష్టం నుంచి రక్షిస్తాయి. డయాబెటిస్ వల్ల కలిగే కొన్ని కణాల నష్టాలను ఈ యాంటీ ఆక్సిడెంట్లు తగ్గించడంలో సహాయపడతాయి.

## ఈ సమయాల్లో స్నానం చేస్తే ఇబ్బందులు తప్పవు



స్నానం ఎప్పుడు పడితే అప్పుడు చేస్తున్నారా.. అయితే, మీ తప్పు లేకుండానే ఈ ఆరోగ్య సమస్యలన్నీ కొనితెచ్చుకున్నవారవుతారు. ఈ మాట ఎవరో అంటున్నది కాదు. అటు మానసిక శారీరక ఆరోగ్యంతో పాటు ఆధ్యాత్మిక మార్గంలో వెళ్లాలనుకునే వారు కూడా ఈ విషయం తప్పకుండా తెలుసుకుని తీరాలి. స్నానం చేయకూడని సమయంలో చేస్తే ఎన్నో వ్యాధులకు వెల్కం చెప్పినవారవుతారని నిపుణులు చెప్తున్నారు. స్నానం మన ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో మేలు చేస్తుంది. అయితే, సాంప్రదాయ విశ్వాసాల ప్రకారం, కొన్ని నిర్దిష్ట సమయాల్లో స్నానం చేయడం ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక సమతుల్యతకు హాని కలిగించవచ్చని నమ్ముతారు. ఈ విషయంలో అజాగ్రత్త వహిస్తే శారీరక, ఆధ్యాత్మిక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. స్నానం చేయకూడని నాలుగు సమయాల గురించి, అవి ఎందుకు నిషిద్ధమని భావిస్తారో తెలుసుకుందాం. భోజనం చేసిన వెంటనే స్నానం చేయడం సాంప్రదాయ ఆరోగ్య సూత్రాల ప్రకారం నిషేధం. భోజనం తర్వాత, శరీరంలో రక్తప్రసరణ ప్రధానంగా జీర్ణవ్యవస్థ వైపు కేంద్రీకృతమవుతుంది. ఈ సమయంలో స్నానం చేస్తే, రక్తప్రవాహం చర్మం వైపు మళ్లి, జీర్ణక్రియకు అంతరాయం కలిగించవచ్చు. దీనివల్ల అజీర్ణం, గ్యాస్, లేదా ఇతర జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే, భోజనం చేసిన కనీసం ఒక గంట తర్వాత స్నానం చేయడం ఉత్తమం. అర్ధరాత్రి లేదా రాత్రి లోతుగా స్నానం చేయడం కూడా సాంప్రదాయంలో నిషిద్ధమని చెబుతారు. ఈ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకునే స్థితిలో ఉంటుంది, మరియు రాత్రి వాతావరణం చల్లగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గే ప్రమాదం ఉంది. ఇది జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలకు దారితీయవచ్చు. అంతేకాదు, ఆధ్యాత్మిక దృక్కోణంలో, రాత్రి సమయంలో ప్రతికూల శక్తుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు, ఇది మానసిక సమతుల్యతను దెబ్బతీస్తుంది. జ్వరం, జలుబు లేదా ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు స్నానం చేయడం మానుకోవాలి. ఈ సమయంలో శరీరం బలహీనంగా ఉంటుంది, మరియు చల్లని నీటితో స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత మరింత తగ్గి, ఆరోగ్యం మరింత దిగజారే అవకాశం ఉంది. వైద్యుల సలహా మేరకు, అవసరమైతే వెచ్చని నీటితో తేలికపాటి స్పాంజ్ బాత్ చేయడం మంచిది, కానీ పూర్తి స్నానం నివారించడం ఉత్తమం. సూర్యాస్తమయం తర్వాత, ముఖ్యంగా సాయంత్రం లేదా రాత్రి సమయంలో స్నానం చేయడం సాంప్రదాయంలో నిషేధించబడింది. ఈ సమయంలో శరీరం రోజంతా పనిచేసిన తర్వాత విశ్రాంతి మోడ్‌లోకి వెళుతుంది. స్నానం చేయడం వల్ల శరీర సహజ లయ భంగమవుతుంది, ఇది కీళ్ల నొప్పులు, అలసట, లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. అంతేకాదు, సాంప్రదాయ విశ్వాసాల ప్రకారం, సాయంత్రం సమయంలో ప్రతికూల శక్తుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, ఇది ఆధ్యాత్మిక అసమతుల్యతకు కారణమవుతుందని చెబుతారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే చక్కెరను కంట్రోల్ చేసుకోవాల్సిందే..



ఈ రోజుల్లో అధికంగా చక్కెర తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. ఊబకాయం నుంచి గుండె జబ్బులు వరకు అన్ని సమస్యలూ చక్కెర మోతాదుతో సంబంధం కలిగి ఉంటాయి. WHO సూచనల ప్రకారం రోజువారీ చక్కెర పరిమితిని పాటించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ రోజుల్లో అధికంగా చక్కెర తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. చక్కెర తక్కువగా తీసుకుంటే ఊబకాయం, డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యలు దూరం కావచ్చు. అందుకే ప్రతిరోజూ ఎంత మోతాదులో చక్కెర తినాలో తెలుసుకోవడం అవసరం. WHO సూచనల ప్రకారం పురుషులు రోజుకు 36 గ్రాముల వరకు అదనపు చక్కెర మాత్రమే తీసుకోవాలి. అంటే దాదాపు 9 టీస్పూన్లు.

దీని కంటే ఎక్కువ తింటే శరీరంలో కేలరీలు అధికమవుతాయి. ఇది బరువు పెరగడానికి దారి తీస్తుంది. కొంతకాలం తర్వాత ఇతర ఆరోగ్య సమస్యలు కూడా మొదలవుతాయి. 2 నుండి 18 సంవత్సరాల వయసు పిల్లలు రోజుకు 25 గ్రాముల లోపే చక్కెర తినాలని సూచించబడింది. అంటే సుమారుగా 6 టీస్పూన్లు. ఈ వయసులో ఎక్కువగా చక్కెర తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల వారిలో డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది. చిన్నపిల్లలకు తక్కువ చక్కెర తినే అలవాటు పెడితే భవిష్యత్తులో ఆరోగ్యంగా జీవించవచ్చు. 2 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు అదనంగా చక్కెర తీసుకోవడం పూర్తిగా నివారించాలి. ఈ వయసులో శరీరం త్వరగా అభివృద్ధి చెందుతుంది. ఎక్కువ చక్కెర తీసుకుంటే అది శరీరానికి హానికరం. ఈ సమయంలో తీపి ఆహారాల బదులు సహజంగా ఉండే తీపిని ఉన్న పండ్లు ఇవ్వడం మంచిది. చక్కెర ఎక్కువగా తీసుకుంటే శరీరానికి అవసరమైన దాని కన్నా ఎక్కువ కేలరీలు అందుతాయి. ఇది శరీర బరువు పెరగడానికి కారణం అవుతుంది. అలాగే అధిక చక్కెర వల్ల రక్తంలో ట్రైగ్లిసరైడ్స్ స్థాయిలు పెరుగుతాయి.

ఇది గుండె సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం కలుగజేస్తుంది. గుండె బలహీనపడుతుంది. చక్కెర ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. దీని వల్ల ఫ్యాటీ లివర్ అనే వ్యాధి వస్తుంది. ఇది కాలేయ పనితీరుపై ప్రభావం చూపుతుంది.

## ఇవి తింటే రోగాలు నయమవుతాయో తెలుసా..



నల్ల టమాటాలు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అవి తక్కువ కేలరీలను కలిగి ఉండటం వల్ల బరువు నిర్వహణకు కూడా ఉపయోగపడతాయి. అంతేకాదు, వాటిలోని యాంటీఆక్సిడెంట్లు సూర్యుని యూవీ కిరణాల నుండి చర్మాన్ని రక్షించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నల్ల టమాటాలు.. వాటి ప్రత్యేకమైన రంగుతో మాత్రమే కాదు. ఆరోగ్యప్రయోజనాల కారణంగా కూడా ఎంతో గుర్తింపును తెచ్చుకున్నాయి. సాధారణ ఎరుపు టమాటాల కంటే ఇవి అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఇతర పోషకాలను కలిగి ఉంటాయి. నల్ల టమాటాలు ఆరోగ్యానికి అందించే ఐదు ముఖ్యమైన ప్రయోజనాలను వివరంగా తెలుసుకుందాం. నల్ల టమాటాలు యాంటీఆక్సిడెంట్ల గనిగా పిలవబడతాయి, ముఖ్యంగా ఆంథోసైనిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఇందులో సమృద్ధిగా ఉంటుంది. ఈ ఆంథోసైనిన్‌లు నల్ల టమాటాలకు వాటి గాఢ రంగును అందిస్తాయి మరియు శరీరంలో ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు శరీర కణాలను రక్షించి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. నల్ల టమాటాలలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది, ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ సి కొలాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది, ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు గాయాలను త్వరగా నయం చేయడానికి సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో నల్ల టమాటాలను చేర్చడం ద్వారా శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచవచ్చు. నల్ల టమాటాలలో లైకోపీన్, పొటాషియం మరియు ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. లైకోపీన్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది, అయితే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ పోషకాలు గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించి, హృదయ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. నల్ల టమాటాలను ఆహారంలో చేర్చడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని సహజంగా కాపాడుకోవచ్చు.నల్ల టమాటాలలో విటమిన్ ఎ మరియు బీటా-కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

# సినిమా



## ‘హిట్ 3’లోని వయెలెన్స్‌ని ఎంజాయ్ చేస్తారు

“హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన ‘హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్’ రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. ‘హిట్: 3’లో యాక్షన్, వయొలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి” అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు. ‘హిట్ 3’ షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. ‘హిట్ 3’ చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక ?పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయొలెన్స్ డిస్టర్బ్ చేసేలా ఉండదు. ‘సలార్’ సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు ‘హిట్ 3’ యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే ‘ఎ’ సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను. వయొలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. ‘జెర్సీ, హాయ్ నాన్న, దసరా’... ఇప్పుడు ‘హిట్ 3’... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. ‘హిట్ 3’ వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు. శైలేష్ కొలను ‘హిట్’ లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. ‘హిట్ 3’ అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా ‘ప్యారడైజ్’ కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

## దాని మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని ఉంది.. కాని ఎందుకు ఈ గొడవలు అంటున్న బన్నీ వాసు



అల్లు కాంపౌండ్ సపోర్ట్‌తో నిర్మాతగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు బన్నీ వాసు. నిర్మాతగా ఆయన తీసే సినిమాలకి ప్రేక్షకాదరణ బాగానే ఉంటుంది. ఇక సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన చేసే కామెంట్స్ కొన్ని వివాదాస్పదం కూడా అవుతుంటాయి. తాజాగా బన్నీ వాసు శాంతి సందేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సోషల్ మీడియా పేజ్‌లో బన్నీ వాసు.. ఓ విషయం మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని అనిపిస్తుంది. కాని ఇప్పుడు ఎందుకీ గొడవలు . శాంతి.. శాంతి.. శాంతి..!’ అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆయన దేనిపై తన అసహనాన్ని వెళ్లగక్కారనే దాని గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బన్నీ వాస్ ఏ అంశంపై ఇలాంటి కామెంట్ చేశారా అనే దానిపై చర్చ నడుస్తుంది.. అయితే.. ఇటీవల సింగిల్ ట్రైలర్‌లో కొన్ని డైలాగ్స్ వివాదానికి దారి తీయగా.. దీనిపైనే ఆయన పోస్ట్ పెట్టారని కొందరు ముచ్చటించుకుంటున్నారు. సింగిల్ మూవీ డైలాగ్ వివాదం ఏంటంటే ట్రైలర్‌లో.. శ్రీవిష్ణు ‘శివయ్యా..’ అని అరుస్తూ ఉంటాడు. దానిపై విష్ణు అసంతృప్తిగా ఉన్నారనే టాక్ వినిపించింది. అందుకు కారణం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌లో ఆయన శివయ్య అని గట్టిగా అరిచారు. దానిపై తెగ ట్రోలింగ్ నడిచింది. దానిని బేస్ చేసుకొనే సింగిల్’ ట్రైలర్‌లోనూ శ్రీ విష్ణు ‘శివయ్యా’ అంటూ వెటకారం చేసేలా అరవడం , ట్రైలర్ చివర్లో ‘మంచు కురిసిపోతుందని’ అంటూ శ్రీవిష్ణు డైలాగ్ చెప్పడం కూడా కొంత వివాదాస్పదం అయింది. వివాదం ముదురుతుంది అనుకున్న సమయంలో శ్రీ విష్ణు వీడియో విడుదల చేస్తూ.. కన్నప్ప టీమ్ మేము వాడిన డైలాగ్స్ కి హర్ట్ అయ్యారని తెలిసింది. అది కావాలని చేసింది కాదు. తప్పుగా కన్వే కావడంతో వెంటనే మేము స్పందించి ఆ డైలాగ్స్ తీసేస్తున్నాము. ఆ డైలాగ్స్ సినిమాలో కూడా ఉండవు. హర్ట్ చేద్దామనే ఉద్దేశం అయితే లేదు. ప్రజెంట్ జనరేషన్ వాడే సినిమా రిఫరెన్స్ లు, మీమ్స్ సినిమాలో ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాసెస్ లోనే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్ గార్ల డైలాగ్స్ కూడా వాడాము. ఒక పాజిటివ్ గానే కామెడిగానే ఇవన్నీ చేసాము. అలాంటివి మీకు ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే సారీ అని అన్నాడు.

## శర్వానంద్ పీరియాడిక్ ఫిలిం.. ‘భోగి’ కాన్సెప్ట్ వీడియో రిలీజ్



ఇరవై ఎకరాల్లో శర్వానంద్ ‘భోగి’ ఆరంభించారు. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి ‘భోగి’ టైటిల్ ఖరారైంది. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ పీరియాడికల్ యాక్షన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా మరో హీరోయిన్ డింపుల్ హయతి ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కాగా ‘ఫస్ట్ స్పార్క్’ అంటూ ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను విడుదల చేసి, ఈ సినిమాకు ‘భోగి’ టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా, బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లుగా యూనిట్ వెల్లడించింది. “1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్రల ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో ‘భోగి’ సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రొడక్షన్ టీమ్ ఆరు నెలలు కష్టపడి, దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేశారు. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం. ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా చేస్తున్నారు” అని చిత్రబృందం పేర్కొంది.



## కింగ్... జాకీ... క్వీన్

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తీ తరేజా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా ‘కేజేక్యూ: కింగ్ జాకీ క్వీన్’. 1990 నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ క్రైమ్ డ్రామాకు కేకే దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను హీరో నాని లాంచ్ చేశారు. ‘ఈ సిటీ, గన్ను... రెండూ ఒక్కటే. యవ్వని చేతిలో ఉండతో వాని మాట వింటది’, ‘మగాడు గెలుచుకుంటాడు. కానీ వాడు లాక్కుంటాడు. మరి... నువ్వేంటి?’ ‘పెద్దదైనా చిన్నదైనా రిస్క్ ఒక్కటే... చేసేదేదో పెద్దగా చేద్దాం... వాళ్లో.. మనమో...’ అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. రాజు పాత్రలో దీక్షిత్ శెట్టి, క్వీన్‌గా యుక్తీ తరేజా, జాకీ ?ాత్రలో శశి ఓదెల నటించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ%-% “నాలో ఉన్న ప్రతిభను ?ోత్సహిస్తూ, నన్ను స?ోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం” అని తెలి?ారు. “దీక్షిత్, శశి నాకు మంచి మిత్రులై ?ోయారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలి” అని చెప్పారు యుక్తీ తరేజా. “ఈ సినిమా చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది” అని పేర్కొన్నారు శశి. “ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు (ఆడియన్స్) చూస్తేనే బాగుంటుందని నా ఫీలింగ్. సినిమా రిలీజ్ తర్వాత నేను మాట్లాడతాను” అన్నారు కేకే. ఛాయాగ్రాహకుడు నాగేశ్ మాట్లాడారు. ఈ సినిమాకు సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

## హిట్ 4 హీరో అలా తెలిసింది.. ఏసీపీ వీరప్పన్‌గా చెన్నై సూపర్ కింగ్ ఫ్యాన్



హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న ప్రతి సినిమా కూడా ప్రేక్షకులకి మంచి కిక్ ఇస్తుంది. నాని నిర్మాణంలో ఈ చిత్రాలు రూపొందుతుండగా, ప్రతి సినిమా కూడా ఒకటిని మించి ఇంకోటి అనేలా ఉంది. హిట్1 లో విశ్వక్ సేన్ నటించగా, ఆ మూవీ చివరిలో హిట్ 2 హీరో అడివి శేష్ అని రివీల్ చేశారు. ఇక ‘హిట్ 2’ క్లైమాక్స్ తర్వాత సీన్‌లో ‘హిట్ 3’లో హీరోగా అర్జున్ సర్కార్ పాత్ర నేచురల్ స్టార్ నాని చేస్తున్నట్టు రివీల్ చేశారు. హిట్ 3 చిత్రం ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్స్ పడ్డాయి. మూవీ చూసిన వారందరు కూడా మూవీపై పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. ఇక ‘హిట్ 4’లో హీరోను ‘హిట్ 3’ ఎండింగ్‌లో చూపించడం విశేషం. ‘హిట్ 4’లో హీరో కార్తీ అని కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. కార్తీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలని హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ చేయడంతో ఆ విషయం బయటకు వచ్చింది. మూవీ లీక్స్‌పై దర్శకుడు శైలేష్ కొలను సోషల్ మీడియా వేదికగా కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే హిట్ 3 రిలీజ్ సందర్భంగా హిట్ 4 హీరోని అఫీషియల్‌గా ప్రకటించారు. సీపీ వీరప్పన్ పాత్రలో కార్తీ ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో సిల్వర్ స్క్రీన్ మీద రిపోర్ట్ చేయనున్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే%ొ% ‘హిట్ 4’లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానిగా కార్తీ సందడి చేయనున్నారు. కార్తీ గతంలో చాలా సార్లు పోలీస్ ఆఫీసర్‌గా నటించాడు. మాస్ మహారాజ్ రవితేజ హీరోగా రాజమౌళి తీసిన ‘విక్రమార్కుడు సినిమాని ‘ఖాకి పేరుతో రీమేక్ చేశారు. ఈ సినిమా తెలుగులోనూ హిట్ అయ్యింది. త్వరలో విడుదల కానున్న ‘వా వాతియార్’లోనూ ఆయనది పోలీస్ రోల్. అందులో కామెడీ చేయనున్నారు. అయితే కార్తీకి తమిళంతో పాటు తెలుగులోను క్రేజ్ ఉంది. ఆయన చేస్తున్న హిట్ 4 చిత్రం తెలుగుతో పాటు తమిళంలో సందడి చేయనుంది.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి

-మొదటిపేజీ తరువాయి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి తో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా



పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు.

# తెలంగాణ జైళ్లలో ఇద్దరు పాకిస్తానీలు

**హైదరాబాద్ :** జైలు శిక్షలు పూర్తి చేసుకున్న ఇద్దరు పాకిస్తానీ జాతీయులు తెలంగాణ జైళ్లలో అనేక సంవత్సరాలుగా నిర్బంధంలో ఉన్నారు. పాకిస్తాన్ వారిని పౌరులుగా అంగీక రించడం లేదు. హైదరాబాద్‌లో గూఢచర్యం కేసులో నిర్దోషి గా విడుదలైన షేర్ అలీ కేశ్వానీ ఇప్పటికీ జైల్లోనే ?న్నారు. 2015 నుండి చెర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నారు. ఆయన పాకిస్తాన్ పౌరుడు.. వెళ్తే నేరుగా పాకిస్తాన్ వెళ్లిపోవాలి. ఇండియాలోకి అనుమతించరు. అయితే పాకిస్తా న్ మాత్రం ఆయన తమ పౌరుడు కాదని రానిచ్చేందుకు అంగీకరించడంలేదు. ఉత్తరప్రదేశ్‌లో మరో కేసులో దోషిగా తేలిన మరో పాకిస్తానీ 2014లో శిక్షను పూర్తి చేసుకున్నారు. పోలీసులు అతన్ని ఆగ్రా జైలు నుండి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. శిక్షను పూర్తి చేసిన 50 ఏళ్ల వయసున్న మరో పాకిస్తానీ జాతీయుడు మొహమ్మద్ నజీర్ 2018 నుండి చంచల్‌గూడ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడు. నేపాల్ ద్వారా భారతదేశంలోకి ప్రవేశించిన నజీర్‌ను డిసెంబర్ 2013లో అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. స్థానిక కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది.డిసెంబర్ 2018లో ఆయన తన శిక్షను పూర్తి చేసుకున్నారు.ఇద్దరు పాకిస్తానీ జాతీయులను బహిష్కరించడానికి వీలుగా, తెలంగాణ జైలు అధికారులు పాకిస్తాన్ రాయబార కార్యాలయం ద్వారా కాన్సులర్ యాక్సెస్ ఏర్పాటు చేశారు. కానీ వారిని తమ పౌరులుగా గుర్తించేందుకు పాకిస్తాన్ అధికారులు నిరాకరించారు. శిక్షలు ముగిసిన తరవాత కాన్సులర్ యాక్సెస్ కోసం తీహార్ జైలు (ఢిల్లీ)కి పంపారు, కానీ పాకిస్తాన్ వారిని తమ పౌరులుగా అంగీకరించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం, వారిని బహిష్కరించే వరకు వారు నిర్బంధంలో ఉంచామని తెలంగాణ జైళ్ల శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నిబంధనల ప్రకారం, ఒక విదేశీ పౌరుడి శిక్ష పూర్తయిన తర్వాత,వారిని సంబంధిత రాయబార కార్యాలయానికి అప్పగించిన తర్వాత వారి స్వదేశానికి పంపించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరు పాకిస్థానీ ఖైదీలతో సమస్య సంవత్సరాలుగా కొనసాగుతోంది. పాకిస్తాన్ వారిని తమ వారిగా గా అంగీకరించడం లేదు, కాబట్టి వారు రాష్ట్ర జైళ్లలోనే నిర్బంధంలో ఉన్నారు. తెలంగాణలో నిర్బంధ కేంద్రాలు లేనందున, వారిని బహిష్కరించే వరకు జైలులోనే ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత కేంద్రం ఆదేశాల మేరకు స్వల్పకాలిక వీసాలపై హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాకిస్తానీ పౌరులు భారతదేశం విడిచి వెళ్లారు. తెలంగాణలో 200 మందికి పైగా పాకిస్తానీ జాతీయులు ఉన్నారని,వారిలో ఎక్కువ మంది హైదరాబాద్‌లో ఉన్నారని, 190 మంది దీర్ఘకాలిక భారతీయ వీసాలపై ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏప్రిల్ 25న అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి గడువు దాటి భారతదేశంలో పాకిస్తానీ జాతీయులు ఎవరూ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏప్రిల్ 22న, కాశ్మీర్‌లోని పహల్గామ్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మందిని చంపేశారు.

# ఎల్ఆర్ఎస్ మరో రోజు గడువు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ గడువును పెంచింది. ఈ ఎల్ఆర్ఎస్‌లో భాగంగా భారీగా దరఖాస్తులు వస్తున్నాయి. అదే టైంలో సాంకేతికంగా కూడా ఫీజులు చెల్లించడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నార. అందుకే ప్రజల నుంచి వస్తున్న స్పందనతోపాటు క్లియర్ చేయాల్సిన ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్లు క్రమబద్ధీకరించేందుకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసుకునే ఫెసిలిటీ కల్పించింది. ఈ గడువు ఏప్రిల్ 30తో ముగిసింది. దీన్ని మరో మూడు రోజులు అంటే మే 3 వరకు పెంచుతూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు రాత్రి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు. అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్లను క్రమబద్ధీకరిం చేందుకు 2020లో ల్యాండ్ రెగ్యులలరైజేషన్ స్కీమ్‌ను తీసుకొచ్చారు. కొంత ఫైన్‌తో అక్రమ లేఅవుట్‌లు, ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఆమోదిస్తుంది. అలాంటి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు అంగీకరిస్తుంది. అందుకే ఈ స్కీమ్ కింద భారీ సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారు. 2025 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ కింద ఫీజులు చెల్లించే వారికి 25 శాతం రాయితీ ప్రకటించింది. ఈ రాయితీ మార్చి 31 నాటికి చెల్లించే వారికి మాత్రమే వర్తిస్తుందని మొదట పేర్కొంది. అయితే చాలా మంది దరఖాస్తుదారులు సాంకేతిక సమస్యలు, వెబ్‌సైట్‌లో లోపాలు, ఇతర అడ్డంకుల వల్ల చెల్లింపులు చేయలేకపోయారు. వారి అభ్యర్థన మేరకు గడువును ఏప్రిల్ 30 వరకు పెంచారు. అయినా ఇంకా చాలా మంది దరఖాస్తు చేసుకోలేదు. దీంతో మరో మూడు రోజులు ఆఖరి ఛాన్స్ ఇస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ పథకం కింద దరఖాస్తుదారులు రెగ్యులరైజేషన్ ఫీజుతోపాటు ప్రో-రాటా



ఓపెన్ స్పేస్ ఛార్జీలను కూడా చెల్లించవచ్చు. ఈ రెండింటిపై 25 శాతం రాయితీ వస్తుంది. మే 3 లోపు చెల్లించే వాళ్లకే ఈ రాయితీ వర్తిస్తుంది. తర్వాత చెల్లిస్తే కచ్చితంగా వంద శాతం ఫీజు కట్టించుకుంటారు. ఈ స్కీమ్ నుంచి భారీగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం ఆశించింది. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో భారీ సంఖ్యలో క్రమబద్ధీకరణకు వస్తారని ఆలోచించింది.మార్చి చివరి నాటికి రెండు లక్షల మంది దరఖాస్తుదారులు ఫీజులు చెల్లించారు. ఏప్రిల్ 30 నాటికి మరో లక్షన్నర దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అనుకుంటున్నారు. ఈ మూడు రోజుల గడువు పెంపుతో మరిన్ని దరఖాస్తులు పరిష్కారం అవుతాయని భావిస్తున్నారు. ప్రభుత్వం దరఖాస్తుదారులకు మూడు రోజుల గడువులో చెల్లింపులు పూర్తి చేయాలని సూచించింది. ఎల్ఆర్ఎస్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. మీ అప్లికేషన్ స్టేటస్ కూడా తెలుసుకోవచ్చు. సమస్యలు ఎదురైతే హెచ్ఎండీ ఫోన్ నెంబర్ 18005998838కి ఫోన్ చేసి సాయం పొందవచ్చు. మేడే సెలవు అయినప్పటికీ ఈ పోర్టల్ పని చేస్తుందని అధికారులు చెబుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావుకు హైకోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ప్రభాకర్‌రావు 30ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించారని, రాష్ట్రపతి అవార్డును సైతం పొందారని ఆయన తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం కక్షసాధింపు మాత్రమేనని వాదించారు. కొందరు రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకొని పెట్టిన కేసులో ప్రభాకర్‌రావుని నిందితుడిగా చేర్చారన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరగలేదని.. కీలకమైన పరికరాలను ధ్వంసం చేశారనడంలో వాస్తవంలేదని తెలిపారు. 65 ఏళ్ల వయసు ఉన్న ప్రభాకర్‌రావు క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాలో ఉన్నారని.. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభాకర్‌రావు ఆదేశంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, ఆయనకు బెయిల్ మంజూరు చేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. పదవీ విరమణ పొందిన తర్వాత అప్పటి ప్రభుత్వ పెద్దల ఆశీస్సుల తో ఓఎస్డీగా కీలకమైన ఎస్ఐబీలో కొనసాగారన్నారు. ప్రధాన నిందితుడైన ప్రభాకర్‌రావును ప్రశ్నిస్తే కీలక సమాచారం వస్తుందని పీపీ వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.



## అవినీతి మరకలను నిరూపిస్తే దేనికైనా సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

సంబంధాలున్నాయన్నారు. ఇలంబర్తికి తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అధికారుల బదిలీలు ప్రభుత్వంలో సర్వసాధారణంగా జరుగుతుందన్నారు. ఇలంబర్తికి వచ్చింది ప్రమోషన్.. డిమోషన్ కాదన్నారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే కొనసాగింపు

-మొదటిపేజీ తరువాయి

రాజేశ్వర్‌రావు ఈ నెల 17న నియామకాల ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశాలిచ్చారు. తాజాగా ఈ వ్యాజ్యం శుక్రవారం విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫు న్యాయవాది రచనా రెడ్డి, టీజీపీఎస్సీ తరఫున న్యాయవాది రాజశేఖర్ తమ వాదనలు వినిపించారు. రీకౌంటింగ్‌లో ఓ అభ్యర్థికి 60 మార్కులు తగ్గాయని రచనా రెడ్డి కోర్టుకు తెలపడంతో సదరు అభ్యర్థి పత్రాలు కోర్టుకు సమర్పించాలని టీజీపీఎస్సీని న్యాయమూర్తి ఆదేశించారు. తదుపరి విచారణలో పత్రాలు సమర్పిస్తామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది తెలిపారు. వెకేషన్‌లోగా స్టేపై నిర్ణయం తీసుకోవాలని డివిజన్ బెంచ్ చెప్పిందని టీజీపీఎస్సీ కోర్టుకు తెలిపింది. కాగా, విచారణను వేగంగా ముగించలేమని జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు తెలిపారు. వేలాది మందికి సంబంధించిన విషయం కాబట్టి తొందరపడవద్దని, వెంటనే తీర్పు కావాలని ఒత్తిడి చేయవద్దని సూచించారు. తదుపరి విచారణను ధర్మాసనం జూన్ 11వ తేదీకి వాయిదా వేసింది. అప్పటిదాకా మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

## నేనింతే!

-మొదటిపేజీ తరువాయి

సరిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో కొందరు మాత్రం హ్యాపీగానే ఉన్నారు. ఇటీవల మీనాక్షి నటరాజన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీలో క్రమశిక్షణ అవసరం అని గుర్తించిన ఆమె ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా గాంధీభవన్ లో జరిగిన సమావేశానికి నియోజకవర్గాల పరిశీలకుల సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వారిపై అప్పటికప్పుడు వేటు వేశారు.వారిని పరిశీలకుల పదవి నుంచి తొలగించారు. ఎమ్మెల్యేలు అని కూడా చూడలేదు. గీత దాటితే వేటు తప్పదంటూ స్ట్రాంగైన హెచ్చరికను పంపగలిగారు. ఈ సమావేశానికి హాజరుకాని అందరు పరిశీలకులను తొలగించి తాను ఇంతే అన్నట్లు మీనాక్షి నటరాజన్ హస్తం పార్టీనేతలకు ఝలక్ ఇచ్చారు.అయితే 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యత ఇవ్వాలని కూడా నిర్ణయించిన మీనాక్షి నటరాజన్ కమిటీలో వారికే చోటు కల్పించాలని భావిస్తున్నారు. మొత్తం మీద మీనాక్షి నాటరాజన్ దెబ్బకు కాంగ్రెస్ నేతలు కంగు తింటున్నారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది: మాజీ మంత్రి హరీశ్‌రావు



జహీరాబాద్: భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. "సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుంది" హరీశ్ రావు తెలిపారు

## గొంతెండిపోతోంది!

**హైదరాబాద్ :** రాష్ట్రంలో వేసవి ఎండలు మండిపోతుండటంతో తాగునీటి ఎద్దడి మొదలయ్యింది. వివిధ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు ఇప్పటికే 40 డిగ్రీలు దాటాయి. రాబోయే నెల రోజుల్లో వేసవి తీవ్రత పెరిగితే ఆ మేరకు తాగునీటి సమస్యలు కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. మిషన్ భగీరథ కింద తాగునీటి సరఫరా జరుగుతున్న ప్రాంతాల్లో కూడా ప్రజలు మంచినీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు జిల్లాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జలశయాలు, చెరువులు లేనిచోట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోర్ల ద్వారా భగీరథ ఓవర్‌హెడ్ ట్యాంకులకు మంచినీటిని సరఫరా చేస్తారు. అయితే జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గడం, చాలాచోట్ల చెరువులు ఎండిపోవడం, భూగర్భ జలాలు ఎండిపోవడంతో సమస్య తలెత్తుతోంది. ప్రస్తు తం ఉమ్మడి నల్లగొండ, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్ తదితర జిల్లాల్లోని కొన్ని మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్టు సమాచారం.

**ఏజెన్సీ ప్రాంతాల్లో ఇక్కట్లు**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మిషన్ భగీరథ నీరు సరిగా సరఫరా కాక ముఖ్యంగా ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో ఇబ్బందులు వస్తున్నాయి. ఇంద్రవెల్లి, జైనూర్, లింగాపూర్, సిర్పూర్ యూ మండలాల్లో గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల బోర్లు, ట్యాంకులతో సరఫరా చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రాజారంలో బోర్ మోటార్ చెడిపోయి నెలలు గడుస్తున్నా మరమ్మతు చేయకపోవడంతో వాటర్ ట్యాంక్‌తో నీటిని సరఫరా చేస్తున్నారు.

**అరకొరగానే భగీరథ నీళ్లు**

నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి మండలం, మోపాల్ మండలాల్లో నీటి సమస్య ఉంది. దీంతో గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. మోపాల్ మండలంలోని పలు తండాలు ముంపు గ్రామాలు కావడంతో ఇక్కడ మిషన్ భగీరథ పైపులైన్లు వేయలేదు. బిచ్కుంద మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు ఎండిపోయాయి. గాంధారి, తాడ్వాయి, లింగంపేట, రామారెడ్డి మండలాల్లోనూ తాగునీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదు.

**సూర్యాపేట మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి**

ఉమ్మడి నల్లగొండ జిల్లా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో దాదాపు 17 వేల మిషన్ భగీరథ కనెక్షన్లు ఉన్నాయి. పట్టణంలో రోజు విడిచి రోజు గంట సేపు నీటి సరఫరా చేస్తున్నారు. అవి గృహ అవసరాలకు ఏమాత్రం సరిపోవటం లేదని స్థానికులు చెబుతున్నారు. శివారు ప్రాంతాలైన భాషా నాయక్ తండా, పిల్లలమర్రి బీబీ గూడెం, కాసింపేట, రామకోటి తండా, అంజనాపురి కాలనీల్లోనూ నీటి కొరత ఉంది. కొన్నిచోట్ల భగీరథ కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.